# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 28 ❖ Issue - 12 ❖ October 2021



# We congratulate

# TANA

## on it's

## Successful completion of

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Volume-28 Issue-12**

**October 2021**


*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*

**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA








మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు
14



తానా పాఠశాల పుస్తకాల పంపిణీ
15



TANA Rice Bags Donation
16



ప్రాధమిక పాఠశాలకు తానా, సామినేని ఫౌండేషన్ సహాయం
19



TANA Hiking Events
22-27



వికలాంగునికి బ్యాటరీ ట్రై సైకిల్ బహూకరణ
20



TANA Cricket Tournament
28


## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
విద్యార్థుల ఉజ్వల భవితకు తానా తోడ్పాటు ... 18
విద్యార్థికి తానా ల్యాప్‌టాప్ ... 18
TANA Yoga Therapy Sessions ... 32

కథ - కోట్ హేంగర్
- కల్పనారెంటాల ... 34

వంశీ పాలమారిన జ్ఞాపకాలు
బొబ్బిలికోట బొబ్బిలి వీణ ... 40

కొసరి పాటల కొసరాజు
- చంద్రహాస్ ... 48

కొండపొలం సినిమా రివ్యూ
- శ్రీ అట్లూరి & జలపతి ... 58

కోలీవుడ్ టు బాలీవుడ్ వయా టాలీవుడ్
- శ్రీ అట్లూరి & జలపతి ... 62


By Dream-Wallpaper.com



## సంపాదకీయం

తానా పాఠకులకి విజయదశమి శుభాకాంక్షలు!

ప్రపంచంలో ఏ సంస్కృతికైనా పండగలు ప్రతీకలు.

కుటుంబాలనీ, బంధువుల్నీ, స్నేహితులనీ అందర్నీ ఒకచోటుకి లాక్కొచ్చేది పండగ. అందరూ కలవడం అన్నది ఒక వేడుక. దానిచుట్టూ ఎన్నో జ్ఞాపకాలు అల్లుకుంటాయి. అందుకే పండగలు సంస్కృతిలో ఒక భాగం. ప్రతీ పండక్కీ ఒక్కో కథుంటుంది. ఆ కథల రూపంలో సాహిత్యమూ, చరిత్రా ముందు తరాలకి అందుతాయి.

ఒకప్పుడు పండగలు పల్లెటూళ్ళలోనూ, పట్టణాల్లోనూ ఎంతో సంబరంగా జరిగేవి. ఇప్పుడు సాంకేతిక ప్రగతి పెరిగింది. చేతివేళ్ళతో ప్రపంచాన్ని చుట్టేసి వచ్చే వెసులుబాటుంది. కానీ ఒకప్పటి బంధుత్వాలూ, స్నేహాలూ ఇప్పుడు సన్నగిల్లాయి. వసుధైక కుటుంబాలు అగ్గిపెట్టెల అపార్ట్‌మెంట్లలో చిక్కుకున్నాయి.

సాంకేతిక మాధ్యమాలు పెరగడంతో అన్నీ మెసేజిల రూపంలోనే ప్రవహిస్తున్నాయి. పలకరించుకోడం పోయి లైకులూ, మెసేజలకే పరిమితం అయిపోతోంది. మనుషుల రాకపోకలు తగ్గి మానవ సంబంధాలు పల్చబడుతున్నాయి.

సాంకేతిక ప్రగతికి మరో పార్శ్వం ఇది. అందుకే ప్రస్తుత తరానికి పండగల అవసరం ఎంతైనా వుంది.

తానా నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన 'కొండపొలం' నవలని అదే పేరుతో సినిమాగా తీసారు. గతంలో ఎన్నో నవలలు సినిమాలుగా రూపొందించబడ్డాయి. పైన చెప్పుకున్నట్లు సాంకేతిక ప్రగతి పెరిగి సాహిత్యం కుంటుపడింది. సినిమాల ద్వారానైనా సాహిత్యానికి, ముఖ్యంగా నవలలకి ప్రాముఖ్యత పెరుగుతుందని ఆశిద్దాం.

పండగ అంటే పంచుకోవడం: అనుబంధాలూ, అనుభవాలూ, గుప్పెడు జ్ఞాపకాలూ!

మీకూ, మీ కుటుంబాలకీ 'పండగ' ఒక మంచి జ్ఞాపకాన్ని మిగల్చాలని ఆశిస్తూ...

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**



## President's Message

**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానా పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ విజయదశమి శుభాకాంక్షలు!

మన సంస్కృతికి ఆయువుపట్టు పండగలు! అందరూ కలిసి ఒకచోట ఆహ్లాదంగా గడపడమే పండగల ప్రధాన లక్ష్యం.

పని ఒత్తిళ్లల్లో చిక్కుకున్న మనందరికి పండగలు ఉపశమన వింజామరలు! మనుషుల మధ్య బాంధవ్యాలు పెంచేవి కూడా పండగలే!

భారతదేశానికి వేల మైళ్ల దూరంలో వున్నా, మన సంస్కృతిని గుర్తు చేసుకుంటూ అమెరికాలో కూడా అందరమూ పండగలు జరుపుకుంటున్నాము. ముఖ్యంగా మన పిల్లలకి పండగల ప్రాముఖ్యత తెలియ చెప్పాల్సిన అవసరముంది.

తానా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసి అప్పుడే మూడు నెలలు అయ్యింది.

గత మూడు నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాము.

ముందుగా 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న తానా ఆశయానికి అనుగుణంగా *Health Fitness Awareness* పేరున హైకింగ్ కార్యక్రమాలూ, గుండెజబ్బులు నివారించడానికి జాగ్రత్తలు వివరిస్తూ వేమూరి మూర్తిగారితో ఒక *Webinaar* నిర్వహించాము. కోవిడ్‌కి సంబంధిన మరొక కార్యక్రమం అనిల్ గ్రంధిగారితో నిర్వహించాము.

ఇవే కాకుండా *Immigration Webinar, Financial Webinar* నిర్వహించాము.

ఇంకా *Chess Competitions* కూడా నిర్వహించాము.

మనపిల్లల కోసం *SAT - ACT* కోచింగ్ తరగతులు నిర్వహించాము.

తానా గ్రంధాలయం ప్రారంభించడం మరొక ముఖ్యమైన కార్యక్రమం. ఎన్నో మంచి పుస్తకాలు ఈ లైబ్రరీలో పొందుపరిచాము.

తానా పాఠశాల తరగతులు మొదలయ్యాయి. తానా కళాశాల రిజిస్ట్రేషన్స్ త్వరలో ప్రారంభిస్తాము.

ఇవే కాకుండా *TANA Team Square* ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఎంతోమందికి సాయం చేసాము. విద్యార్థులకి ల్యాప్ టాప్‌లు, బ్యాక్ ప్యాక్‌లూ అందించాము.

ఈ కార్యక్రమాలు విజయవంతం చేసిన తానా కార్యకర్తలకీ, పాల్గొన్నవారికీ తానా తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

విజయదశమి సందర్భంగా - మొట్టమొదటిసారిగా న్యూయార్క్ టైం స్క్వేర్ వద్ద బతుకమ్మ పండుగ జరుపుకోబోతున్నాము. ఇదొక మహత్తరమైన కార్యక్రమం. ఆ ప్రాంతంలో ఉన్న తెలుగు వారందరూ పాల్గొని విజయవంతం చేస్తారని ఆశిస్తూ-

నవరాత్రి శుభాకాంక్షలతో...

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address:______________________ Phone:______________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ____________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# Vadilal
## Ice creams

# రుచికరమైన అనుభూతి

• • •

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

# న్యూఇంగ్లాండ్‌లో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

తానా న్యూ ఇంగ్లాండ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ 152 జయంతి, 'మాన్ ఆఫ్ పీస్' లాల్ బహదూర్‌శాస్త్రి 117 జయంతి ఘనంగా జరుపుకున్నారు.

స్థానిక షెర్బోర్న్ నగర్ గాంధీ విగ్రహం దగ్గర మహాత్మాగాంధీ యావత్ ప్రపంచానికి చూపిన అహింస మార్గం స్ఫూర్తితో 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ నాన్ వయోలెన్స్' యావత్ ప్రపంచం పాటించటం జాతిపిత గొప్పతనమని శ్లాఘించారు. జాతిపిత చూపిన సత్యం, ధర్మం, అహింస మార్గాలు ముందు తరాల వాళ్లకి విశదీకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి వుంది అని గుర్తు చేసుకున్నారు.

తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం ప్రతినిధి ప్రదీప్ గడ్డం ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు. ప్రదీప్ మాట్లాడుతూ తానా అద్యక్షులు లావు అంజయ్యచౌదరి నాయకత్వంలో గాంధీమార్గాన్ని అనుసరించి పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం ప్రతినిధి ప్రదీప్ గడ్డం, మహాత్మా గాంధీ విగ్రహం వ్యవస్థాపకులు 'లూయిస్', సభ్యులు సూర్య తేలప్రోలు, కంతేటి శ్రీనివాస్, అబ్దుల్ కలాం, మరియు కేపీ సోంపల్లి పాల్గొన్నారు.



# అస్టిన్‌లో తానా పాఠశాల పుస్తకాల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వ ర్యంలో అస్టిన్ ప్రాంతంలో నిర్వహిస్తున్న పాఠశాలలో తెలుగుభాషను నేర్చుకుంటున్న రెండవ విద్యా సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమం తానా జాయింట్ సెక్రటరీ మురళీ తాళ్లూరి అధ్యక్షతన జరిగింది. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి వీడియో కాల్ ద్వారా చిన్నారులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఛైర్మన్ నాగరాజు నలజుల డల్లాస్ నుండి ఆస్టిన్‌కి విచ్చేసి చిన్నారు లను, ఉపాధ్యాయులను, మురళీ తాళ్లూరి, రజని మారం, రాము మారంలను అభినందించారు.

ఈ సందర్భంగా తానా జాయింట్ సెక్రటరీ మురళీ తాళ్లూరి మాట్లాడుతూ ఆస్టిన్‌లో తానా పాఠశాలను బలోపేతం చేయడానికి తమవంతు కృషి చేస్తున్నామన్నారు. దీనికి సహకరిస్తున్న ఉపాధ్యాయు లకు, తానా మరియు పాఠశాల కార్యావర్గానికి ధన్య వాదాలు తెలిపారు. రజని మారం ఉపాధ్యాయు లను సమన్వయం చేసుకుంటూ, టీమ్‌ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ఇరువంటి, రాము శ్యాము భమిడిపాటి, అనుపమ చెరుకూరి, వర్ధిక కంతన, స్రవంతి శ్రీపాద, కీర్తి సుస్మిత బుద్ధ, సీతామహాలక్ష్మీ నభానుపూడి, రజని మారం, రాము మారం మొదలైన ముఖ్యులు పాల్గొని విజయవంతం చేశారు. శ్రీధర్ పోలవరపు, లెనిన్ యర్రం, చిరంజీవి మూపనేని, సుమంత్ పుసులూరి, దిలీప్ చంద్ర, శివ, కిరణ్ తాళ్లూరి, కుమార్ పిచుకల, ప్రసాద్ కాకమాను, మాధవ్ జడల, కృష్ణ ధూళిపాళ, సాంబ వెలమ, బాలాజీ బత్తుల, రామ్ మారం మరియు వాలంటీర్లు పాఠశాల అభివృద్ధికి, తెలుగుభాషకు సేవ చేయడం ఆనందంగా ఉందని, ఎలాంటి సేవకైనా సిద్ధమని తెలియజేశారు. ఆస్టిన్ తానా టీమ్‌కి ధన్యవాదాలు తెలిపారు.





# Rice Bag Donation to Covid Affected Elderly and Unemployed




On behalf of TANA - Telugu Association of North America, 25 Rice bags have been donated to low income Elderly and Unemployed who have been hit the hardest during the Pandemic in Srikakulam and Visakha-patnam districts.

Thank you John Suresh Mahanti garu of Rural Development Welfare Society for planning and implementing this rice bag distribution.

Thank you TANA President Anjaiah Chowdary Lavu, TANA Foundation Chairman Venkata Yarlagadda and TANA Capital Regional Representative Srinivas Vuyyuru, for always encouraging.

Donor for this donation: Bindu Tadivaka.




PROGRAM



# విద్యార్థుల ఉజ్వల భవితకు తానా తోడ్పాటు



తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ ఛైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని ఆధ్వర్యంలో రెండవ విడతలో ఖమ్మంలో మధిర గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని అనుబోతు లావణ్యకు దాత సుమంత్ రామ్ (న్యూయార్క్), రవి సామినేని (కొలంబస్, ఒహయో) సహకారంతో సెప్టెంబర్ 8, బుధవారం నాడు సుమంత్ రామ్, సామినేని నాగేశ్వర రావుగారి చేతుల మీదుగా లాప్‌టాప్ ఇవ్వటం జరిగింది.

# విద్యార్థినికి తానా లాప్‌టాప్

కర్నూలు నగరానికి చెందిన విద్యార్థినికి ఎన్నారై ఫౌండేషన్ ఛైర్మన్ పొట్లూరి రవి సహకారంతో యాభై వేల విలువైన లాప్‌టాప్‌ను అందించారు. కొవిడ్ తీవ్రతతో ప్రతిభావంతులైన విద్యార్థులు కళాశాలకు హాజరుకాలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికోసం తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆదరణ కార్యక్రమంలో భాగంగా డి. అఖిలసాయి అనే విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్నట్లు తానా అధ్యక్షుడు లావు అంజయ్యచౌదరి, తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, ఫౌండేషన్ ట్రస్టీ కో-ఆర్డినేటర్ సామినేని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పా రాజశేఖర్, యూటీఐ బ్యాంకు రిటైర్డ్ చీఫ్ మేనేజర్ రవి నాయక్, సందడి మధు పాల్గొన్నారు.



# ప్రాధమిక పాఠశాలకు తానా, సామినేని ఫౌండేషన్ సహాయం

తానా, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మధిర మండలం, మాటూరిపేట గ్రామంలోని ప్రాధమిక పాఠశాలకు 70 వేల రూపాయల విలువ చేసే 20 డ్యూయల్ డెస్క్ బెంచీలు, పాఠశాలలోని 81 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్స్ అందించడం జరిగింది.

తానా, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో మాటూరుపేట గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారు.

తానావారు, సామినేని వ్యాజ్జయ్య ట్రస్ట్‌వారు దేశానికి రైతు సేవలు అవసరమని, రైతులకు,250 కిట్స్‌లను, కరోనా కష్టకాలంలో పల్స్ మీటర్లను, 6 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్‌ను అంద జేశారు.

కార్యక్రమంలో తానా, సామినేని వ్యాజ్జయ్య ట్రస్ట్ బాధ్యులు, సామినేని నాగేశ్వరావు దంపతులు, రంగారావు, బండి నాగేశ్వరావు వీటిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో, నెల్లూరు రవి, మాదాల రాంబాబు, మాదాల నరసింహారావు, శ్రీను, వాసు, కళాకారులు చిలువేరు శాంతయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.








గ్రామప్రజలు, తల్లి తండ్రులు తానా అధ్యక్షులు అంజయ్య చౌదరిగారిని, తానా ఫౌండేషన్ ఛైర్మెన్ వెంకట రమణ యార్లగడ్డ, ట్రస్టీ రవి సామినేని, సామినేని ఫౌండే షన్ ఛైర్మెన్ నాగేశ్వరరావు సామినేనిలకు అభినందనలు తెలియచేసారు ❊

# వికలాంగునికి బ్యాటరీ ట్రై సైకిల్ బహుకరణ

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం, పాతకాచారం గ్రామానికి చెందిన మన్నెం సతీష్‌కుమార్‌కు తానా ఫౌండేషన్ బాధ్యులు సామినేని రవి, సామినేని వ్యాజ్జయ్య సేవాసమితి తరుపున సామినేని నాగేశ్వర రావు సుమారు అరవైవేల రూపాయల విలువైన బ్యాటరీతో నడిచే మూడు చక్రాలబండిని కొత్తకాచారం గ్రామంలో సతీష్‌కుమార్‌కు ఆయన ఇంటి వద్ద బహుకరించారు. ఈ కార్యక్రమంలో తానా కోశాధికారి పసుమర్తి నాగేశ్వరరావు, NRI ఫౌండేషన్ జిల్లా బాధ్యులు వాసిరెడ్డి అర్జునరావు, బండి నాగేశ్వరరావు, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ జిల్లా బాధ్యులు, సోమవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి సూర్యప్రకాష్‌రావు, కృష్ణ, మొగలయ్య తదితరులు పాల్గొన్నారు.

తనకు బ్యాటరీతో నడిచే మూడుచక్రాల సైకిల్ ఇచ్చినందుకు తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ ఛైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, ట్రస్టీ రవి సామినేని, సామినేని ఫౌండేషన్ ఛైర్మెన్ నాగేశ్వరరావు సామినేనిగార్లకు సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి సహకరించిన దాతలు ప్రసన్న అడుసుమిల్లి, శివకృష్ణ మందలపు, శశాంక్ యార్లగడ్డ, వంశీ వాసిరెడ్డి, రవి పొట్లూరి, శంకర్‌రావులకు తానా ఫౌండేషన్ ఛైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, ట్రస్టీ రవి సామినేని కృతజ్ఞతలు తెలియచేసారు.



www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner | DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# TANA HIKING EVENT

## *NJ Region*

TANA conducted Hiking event at Sourland Park, Hillsborough, NJ on Saturday September 25th 2021. The event was a grand success with huge participation. Thanks to TANA President Mr. Anjayya Chowdary Lavu, Raja Kasukurthi, Community Services Coordinator, Laxmi Devineni, BOD Treasurer, Foundation Trustees: Vidya Garapati & Srinivas Oruganti for encouraging us to conduct this event.







Thank you all the participants who made this hiking event a grand success with fun and joy.

Thank you Sree Konanki, Rekha Uppaluri, Tulasiram Kodali, Sudheer Narepalepu, Vijaya Nadella and entire TANA NJ team for the coordination.

This event really encouraged younger generation to be part of TANA Health and Wellness programs. We will continue to conduct more programs for the health and wellness of community. ❀







## *Atlanta*

Atlanta TANA hiking event a huge Success.

Nestled in the rolling woods on the banks of Lake Lanier at Charleston Park in Cumming, GA, TANA conducted a hikining event on Sunday September 26th, 2021.

The pleasant weather with beautiful views of the lake and warm Indian breakfast provided by TANA volunteers provided a great start for the hike.

The hike route planned by Rajesh Jampala, Murali Boddu, Anil Yelamanchili, Vinay Maddineni (TANA Foundation trustee) and Bharath Maddineni (Joint Treasurer) and led by young volunteers (Tanish Jampala, Monish Jampala, Rithik Narra, Rusheel Narra, Mohnish Maddineni and Akhil Nandyala) guided the large number of
















participants across the 4.5 mile length of the trail.

Thanks to Venkat Meesala for leading the effort in coordinating the event

The best part of the hike is the participation of people in all ages from 6 to 65 with each and everyone appreciating the effort and hospitality of all the TANA volunteers. The unanimous verdict from all the participants was appreciating TANA for this event and hoping TANA would add more events like this in the future.

# Mid-Atlantic

As part of TANA Health and Wellness drive, Philly TANA has conducted a hiking event in the historical Valley Forge Park, PA on October 2nd, 2021.

At the start of the trail, the participants took a moment to pay rich tributes to Mahatma Gandhi and Lal Bahadur Shastri on their Jayanthi.

The hikers enjoyed the warm sunshine, the sound of the wind rushing through the trees overhead, and the soft earthy feel of the trail under their boots. Hikers completed the 3.5-mile stretch in 90 mins with some picturesque views of Valley Creek.

Thanks to Gopi Vagvala, Chalam Pavuluri, and Ranjit Mamidi for planning and executing the event. Also, would like to express our gratitude to Ravi Potluri and Satish Tummala for supporting the event.

Thanks to TANA President Anjaiah Chowdary Lavu and leadership for encouraging in organizing these wellness programs.







Telugu Association of North America
TANA
Est. 1977
www.tana.org
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org


TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org






TANA

# TANA CRICKET TOURNAMENT

## *Chicago Cricket Team*

126 players!! 2055 runs scored!! 159 wickets!! 57 sixers!! 126 catches!!

Successfully completed our TANA T20 cricket tournament in Chicago!

Congratulations to Team - Oh Gawd for winning the TANA T20 Cricket Tournament - Chicago finals!!

We would like to thank Hema Kanuru garu for sponsoring the TANA T20 Cricket Tournament to bring our community together. Thank you for being the backbone of this event since day 1. All the teams have been very pleased and encouraged by his passion towards the game.

Huge thanks to our beloved president Anjaiah Chowdary Lavu for giving us a free hand to come up with unique ideas to bring our communities together.

Special thanks to Dr. Devi Prasad, Hanumantha Chekuri, Uma Aramandla Katiki, Krishna Mohan Chilumukrui, Madan Pamulapati, Murali and Harrish for part taking in the final event and encouraging the teams with positive words and awards.

*Final Winners:* **Team OhGawd**
*Runners: Team Yorkers*
*Man of the Tournament*
**Naresh Chauhan (725 points)**
*Man of the Match (Final)*
**Pragnesh Patel**
*Best Batsmen*
**Pavan Shetty (108 runs)**
*Best Bowler*
**Naresh Chauhan (10 wickets)**

A special mention to Hema Kanuru and Santosh Pindi for initiating this event for our community in Chicago. It's no small feat to coordinate with trams, city for grounds and make it a reality!! Thank you!

For all the match results and stats please clink on the link -
https://cricclubs.com/ChampionsLeague#




TANA
SRK













# Midwest Cricket Team

TANA Midwest region conducted a T20 tournament recently with around 30 local Midwest teams sponsored by Hema Kanaru garu(SRK Systems). The final match was conducted on Oct 2nd in Naperville between OhGawd and Yorkers teams. In this final game OhGawd team won by 9 runs.

On the final day Mr. Shashank Yarlagadda invited as chief guest and presented the trophies to the winners. Along with Shashan k, TANA women's services coordinator Uma Katiki, Krishna Mohan, Prasad Potluri, Santosh and all local Chicago land Indian associations participated in this event.

Thank you TANA Leadership and EC for their support and special thanks to the President Anjaiah Chowdary for his encouragement and support.












# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**


**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**



# TANA
# Yoga Therapy Sessions

TANA started Yoga Therapy sessions on Saturday, September 11th, 2021 with more than 650 registrations with a very successful first session which gave information on the Asanas which can help to reduce migraines and headaches. Each individual yoga session focuses on different health issues we face in daily life and provide yoga therapy solutions to reduce those issues.

Thank you Anjaiah Chowdary Lavu garu (TANA President), Jay Talluri garu (TANA past president), Raja Kasukurthi garu (Community Services Coordinator), Hanu Cherukuri garu ( Mid-West Regional Coordinator), and the entire leadership team for your help and guidance.

***Yoga therapy was started on 9-11-21 at 9 am CST***

***The future sessions will be on-***

***9-18-21 - Week-2***
***Asanas for Spondylitis and sciatica***

***9-25-21 - Week-3***
***Asanas for Mental tension and Asthma***

***10-2-21 - Week-4***
***Asanas for Insomnia***

***10-9-21 - Week-5***
***Asanas for hypertension and depression***

***10-16-21 - Week-6***
***Asanas for Obesity and women health.***

PRESTIGIOUS GATED COMMUNITY BY

INDU INFRA PROJECTS

# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.



Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

Member CREDAI

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net

కథ



* కల్పనారెంటాల

# కోట్ హేంగర్

మాత్రలు వేసుకొని ఎదురుచూస్తోంది. అందరూ చెప్పినట్లు జరుగుతుందా, లేదా? అదే ఆలోచన ప్రీతిని వెంటాడుతోంది. భయంతో ఒళ్లంతా చెమటలు. ఆందోళనతో కడుపు తిప్పుట ఎక్కువైంది. ఆ క్షణంలో ఏదో ఒకటి తినాలనిపిస్తోంది. తియ్యగా, కారంగా, పుల్లపుల్లగా. యూట్యూబ్ వీడియోల పరిజ్ఞానంతో, శానిటరీ పాడ్స్, కిచెన్ టవల్స్, బాత్‌టవల్స్ అన్నీ సిద్ధం చేసుకుంది.






అభ్యుదయ భావాలు కల రచయిత్రి కల్పనారెంటాల. కథలు, కవిత్వం, నవలారచనతో పాటు అనువాదాలు కూడా చేశారు. 'తన్హాయి' నవల ప్రచురించారు. వీరి కథల పుస్తకం 'అయిదో గోడ' రాబోతోంది. పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలో నివాసం.

లేత నీలంరంగు కొత్త టర్కీ టవల్‌ని తీసుకొని బుగ్గలకు ఆనించుకుంది. మెత్తటి బట్ట. 'నా బిడ్డ ఇంత కన్నా మృదువుగా ఉంటుంది.' బిడ్డను మొదటిసారి ఆ టవల్‌లో అందుకొని పాలివ్వాలని కన్న కలలన్నీ కన్నీళ్లధారగా చెంపల మీద కారిపోతున్నాయి. 'సారీ కన్నా, ఈ భూమ్మీదకు నిన్ను రానివ్వటంలేదు. కలిసి ఆడుకోవటం, మాట్లాడుకోవటం మనకు రాసిపెట్టి లేదు. నిన్ను ప్రేమగా పెంచుకునే మరో మంచి అమ్మ కడుపున పుట్టు.' చేత్తో పొట్టను నిమిరింది. లోపల నుంచి ఓ కదలిక. 'నా బుజ్జి కన్నా అటూ ఇటూ తిరుగుతున్నాడు. కాసేపట్లో ఏం జరగబోతోందో వాడికి తెలియదు.' కదలిక కలిగిన చోట, పొట్ట మీద చేయి పెట్టి ప్రీతి మాట్లాడుతోంది.

క్షణంలో చెప్పలేనంత నొప్పితో లుంగలు చుట్టుకుపోయింది. కడుపులో పేగులు మొత్తం కదిలిపోయిన నొప్పి. ఉండ చుట్టుకుపోతున్నంత తీవ్రమైన బాధ. నేల మీదకు ఒరిగిపోయింది. గట్టిగా అరిచేసింది. తొడలు తెగ్గోస్తున్నట్లు, సుత్తులతో కొడుతున్నట్లు నొప్పి. స్కేలు మీద నొప్పి తీవ్రత పది అంకె దాటే ఉంటుంది. కాళ్లు, చేతులు స్వాధీనం తప్పుతున్నాయి. లోపల నుంచి ఏదో కారి కాళ్ల మీదకు పాకుతున్నట్లు తెలుస్తోంది. నైటీ ఎత్తి చూసింది. ఎర్రటి రక్తం. ప్రతి నెలా చూసే రక్తమే. అయినా ఈ రక్తం చూస్తే కళ్లు తిరుగుతున్నాయి. కడుపులో మళ్లీ తిప్పట. వాంతి వస్తోంది. ఓపిక తెచ్చుకొని బాత్రూమ్ లోకి వెళుతుండగా. దబ్బున ఏదో కింద పడింది. బేస్ బాల్ సైజులో రక్తపు ముద్ద. అదోరకమైన నలుపుతో కూడిన ఎరుపు అది. కళ్లకు అసహ్యంగా, మనసుకి బాధగా. మెదడు మొద్దుబారిపోతోంది. ఏదో తెలియని ఉన్మాదం. ఉన్మత్త ఆవేశం.

బాత్రూమ్‌లో కాళ్లు బారజాపుకొని కూర్చొని ఎంత వంగ గలిగితే అంత ముందుకు వంగి రెండు చేతులు లోపలికి పోనిచ్చే ప్రయత్నం చేసింది. సాధ్యం కాలేదు. ముందుకు పడిపోయింది. తల నేలకు కొట్టుకుంది. మళ్లీ లేచి సరిగా కూర్చొని ఒక చేతిని వెడల్పు చేయటానికి ఉపయోగిస్తూ రెండో చేతిని లోపలికి పోనిచ్చే ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నమూ విఫలమైంది. చేతులు లాగేస్తున్నాయి. కళ్లు తిరిగి పోతున్నాయి. ఆన్ లైన్‌లో కెనడా నుంచి ఆర్డర్ చేసి తెప్పించుకున్న మాత్రలు బాగా పనిచేసి గర్భసంచీ నుంచి పిండం జారటానికి సహాయపడ్డాయి. చేతికి ఏదో తగిలింది. ఇవతలకు లాగింది. పేరు తెలియని శరీరభాగం. చేతికి చిక్కిన దాన్ని గబుక్కున వదిలేసింది. కార్పెట్ మీద మరో ముద్ద. పూర్తిగా బయటకు రాకపోవటంతో పిచ్చిపట్టిన దానిలా వెతుకుతోంది. ఇంకా ఇంకా కెలుకుతోంది. పొట్టమీద గుద్దుకుంటోంది. ఓపక్క నొప్పి. మరోపక్క వెతుకులాట. చుట్టూ చూసింది. దూరంగా టాయ్‌లెట్ క్లీనింగ్ బ్రష్ కనిపించింది, పొడవుగా. పనికొస్తుందనుకుంది. లేచి అందుకోవాలనుకుంది, కానీ లేవలేకపోయింది.

కిందపడ్డ రక్తపుముద్దను చూస్తుండిపోయింది, పిచ్చిదానిలాగా. ఇది 'తన చిట్టికన్న శరీరం,' అనుకోగానే చేతుల్లోకి తీసుకోవాలనిపించింది. కానీ చూడడానికి అసహ్యంగా ఉంది ఆ రక్తపుముద్ద. 'ఈ క్షణం దాకా కడుపులో ఉండి, ప్రతి కదలికతో తనను సంతోషపెట్టిన బిడ్డను చూసి తానే అసహ్యపడుతోంద'నుకోగానే తనమీద తనకే జుగుప్స కలిగింది ప్రీతికి.

మళ్లీ తీవ్రమైన బాధ వొళ్లంతా. నొప్పి మాత్రమే శరీరానికి తెలుస్తోంది. కడుపు మొత్తం ఉండగా మారిపోతున్న నొప్పి. తట్టుకోలేని నొప్పి. ఆగని ఏడుపు. అబార్షన్ అంటే చచ్చిపోతున్నంత నొప్పని తెలిసేసరికి చాలా దూరం వచ్చేసింది ప్రీతి.

ఎవరైనా పక్కనుంటే బావుండు. ఏడుపు పంచుకోవటానికో, నొప్పి అని చెప్పుకోవటానికో, 'ఎవ్రీథింగ్ ఈజ్ ఓకే' అని భరోసా ఇవ్వటానికో! 'అతను' గుర్తొచ్చాడు. కలిసి పంచుకున్న సుఖానికి గుర్తుగా మిగిలిన ఈ నొప్పి. చనిపోతున్నంత బాధలోనూ ఆమెలో ప్రశ్నలు. 'తప్పుచేశానా? అబార్షన్ చేసుకొని?' అలా అనుకోవటం నూటొక్కటోసారి. 'చిట్టికన్నా ముక్కలు ముక్కలుగా పడిపోతున్నాడు.' ఆమె కళ్లు మూతలు పడిపోతున్నాయి. నిద్రకాదు. గది మొత్తం గిరగిరా

తిరిగిపోతోంది. గది కింద పడిపోతోంది. బాధ తెలుస్తోంది శరీరానికి. ఒక్కో భాగంలో ఒక్కో రకమైన నొప్పి. కాళ్లు లాగేస్తున్నాయి. చేతులు గుంజేస్తున్నాయి. కడుపు లుంగ చుట్టుకుపోతోంది. బాత్రూమ్ ఎర్రటి కార్పెట్‌లాగా. బాత్ టబ్‌లో కూర్చుందామనుకుంది. చేతకాలేదు. అతనికి ఫోన్ చేసింది. రెండు రింగులకే కట్ చేశాడు. మరో మూడుసార్లు ప్రయత్నించింది. నో ఆన్సర్.

'లాస్ట్ ది బేబీ,' స్నేహితురాలు రీటాకు టెక్స్ట్ చేసింది. శక్తినంతా కూడదీసుకొని లేచి నిల్చుంది. చుట్టూ చూసింది. ఒక్కో ముద్ద ఒక్కోచోట. బట్టలు మార్చుకొని, శానిటరీ నాప్‌కిన్స్ పెట్టుకుంది. లేచెళ్లి మంచం మీద వాలిపోవాలని ఉంది. వోపికలేదు. అక్కడే కూర్చుండిపోయింది. అన్నీ అడ్డంకులను దాటుకొని రక్తనది కాళ్లను ఒరుసుకుంటూ ప్రవహిస్తోంది. ఆ ప్రవాహానికి నాప్‌కిన్స్ ఆగటంలేదు. బతకాలనిపిస్తోంది, బిడ్డ చచ్చిపోయినాసరే. ఇక తప్పక, 911కి కాల్ చేసింది. ఆ తర్వాత జరిగిందేదీ ఆమె చేతుల్లో లేదు.

*

వాడిపోయిన మొహం, వడలిపోయిన శరీరంతో ఆస్పత్రి బెడ్‌మీద జీవచ్ఛవంలా పడి ఉన్న ప్రీతి నుంచి ఆస్పత్రి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. 'ఎప్పటికీ లేవకుండా దీర్ఘనిద్రలోకి వెళ్లాలని ఉంది, ఈ దేహాన్ని డాక్టర్ల చేతుల్లో వదిలేసి.' కానీ ప్రీతికి ఆ అదృష్టం లేదు. ఇద్దరు డాక్టర్లు, నర్సు ప్రీతిని పరీక్ష చేస్తున్నారు. అబద్ధాన్ని నిజంలాగా నమ్మబలికే ప్రయత్నం చేసింది. గర్భవతిని కానని బుకాయించింది ప్రీతి, తన శక్తి మేరకు.

"వజైనల్ పరీక్షలో పిండం ముక్కలు లోపల స్పష్టంగా కనిపిస్తున్నాయి. అవి తీసేసి క్లీన్ చేయాలి," స్పష్టంగా చెప్పేసింది డాక్టర్. తలూపటం తప్ప ఇంకేం మాట్లాడ టానికి మిగలలేదు ప్రీతికి. ఆ ప్రాసెస్ కోసం మత్తుమందిచ్చారు. కాసేపటికి మత్తు నుంచి బయట పడిన ప్రీతికి ఎదురుగా పోలీసులు కన్పించారు. అర్థం కాలేదు, భయమేసింది, కలేమో అనుకుంది.

పోలీసులు అడిగిన ఒక్కో ప్రశ్నకు బలహీనమైన గొంతుకతో సమాధాన మిచ్చింది.

"యు ఆర్ అండర్ అరెస్ట్," తప్ప వాళ్లు చెప్పిన సెక్షన్స్ ఏవీ ప్రీతి బుర్రలోకి ఎక్కలేదు. ఏది తప్పించుకోవాలనుకుందో అదే జరుగుతుండేటప్పటికి ఏం చెప్పాలో తెలియటంలేదు ప్రీతికి. అరెస్ట్ అన్నమాటతో ఏవేవో ఆలోచనలు. 'ఎవరైనా హెల్ప్ చేస్తారా? రీటాకు చెప్పాలా? అతను వస్తాడా ఇప్పుడైనా? అమ్మావాళ్లకు తెలిసిపోతుందేమో?' బట్టలెలా మార్చుకుందో, సంకెళ్లు ఎలా వేయించుకుందో ఏవీ తెలియటంలేదు. తల దించేసుకొని పోలీసుల వాహనంలోకి ఎక్కింది.

*

ప్రీతి గురించి మీడియాలో రకరకాల కథనాలు. ప్రీతి గతం గురించి, కుటుంబం గురించి, ఆన్‌లైన్‌లో కొన్న మాత్రల గురించి, ప్రీతికున్న సంబంధం గురించి ప్రీతి జీవితానికి ఎన్నో కోణాలు చూపిస్తూ.

"This is Mike Pence Indiana. This is Trump America," అంటూ రెండు రాజకీయ పార్టీలు ప్రీతి కేసుని అడ్డం పెట్టుకొని చర్చలు చేస్తున్నాయి. ఇమ్మిగ్రెంట్స్‌ని అడ్డం పెట్టుకొని భ్రూణహత్య చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అబార్షన్‌కి అనుకూలంగా ఉండే మహిళాసంఘాల వాదన.

అన్నీ చర్చలు ఒక్కచోట ఆగుతున్నాయి. అది ప్రీతికి పడబోయే శిక్ష. ఎన్నేళ్లు జైలుశిక్ష విధిస్తే న్యాయం జరుగుతుందో ఎవరికి వాళ్లు తీర్పులిస్తున్నారు.

*

ఇన్నింటిమధ్యా ప్రీతి మానసికస్థితి ఎలా ఉందో అని అదే ఊర్లో ఉన్న అపర్ణ వేదన. ప్రీతితో వ్యక్తిగత పరిచయం లేదు అపర్ణకు. అయినా ఓ దగ్గరతనం. ప్రీతి కథ తెలిసినకొద్దీ ఆమెను కలవాలన్న ఆరాటం ఎక్కువైంది అపర్ణకు.

'ప్రీతి ఒక అమెరికన్ అయితే కలిసేదానివా?' అరుణ్ వేసిన ప్రశ్నకు,

'ఏమో చెప్పలేను. కలిసేదాన్ని కాదేమో?' అపర్ణ సమాధానం విని కళ్లెగరేశాడు.

"అది తప్పే. కానీ ప్రీతి కథ వినగానే నాకేం

గుర్తొచ్చిందో తెలుసా?"

చెప్పమన్నట్లు చూశాడు అరుణ్.

"గాంధారి కథ. గాంధారి తన గర్భవిచ్ఛిత్తి కోసం పొట్టమీద తీవ్రంగా గుద్దుకున్నప్పుడు, లోపల పిండం వంద ముక్కలైతే దాన్ని వంద కుండల్లో పెట్టి కాపాడిన కౌరవుల జన్మ వృత్తాంతం గుర్తుకొచ్చింది. పాపం, ప్రీతికి కూడా అలాంటి మ్యాజిక్ ఏదో తెలిసి ఉంటే బావుండేది కదా!" అపర్ణ గొంతులో బాధ. ఓ నిస్సహాయత. "ఓ అమెరికన్ అమ్మాయి ఇలా చేసి ఉంటే, నాకు గాంధారి గుర్తుకొస్తుందా? అంటే రాకపోవచ్చు. నా ఇండియన్ రూట్స్ నన్ను ప్రీతి విషయంలో మరింత దగ్గర చేశాయి."

"ప్రీతిలాంటి కేసు ఇండియాలో జరగదా అంటే జరగొచ్చు కానీ జైల్లో పెడతారా? అంటే సందేహమే. పాపం ప్రీతి." అరుణ్‌లో కూడా ప్రీతి పట్ల సానుభూతి. "ఇక్కడ పెరిగిన పిల్ల. ఈ చట్టాల గురించి అంతో ఇంతో తెలిసే ఉంటుంది కదా. కనీసం వేరే రాష్ట్రానికి వెళ్లి అబార్షన్ చేయించుకున్నా బావుండేది?" అరుణ్ అన్నదాన్ని ఒప్పుకోనట్లు చూసింది అపర్ణ.

"ఆ అమ్మాయి అంత ఆలోచించి ఇలా చేసిందనుకోను. మందులతో సులభంగా అబార్షన్ అవుతుందని ఆశపడి ఉంటుంది. ఒక్కసారి అది మొదలయ్యాక ఏదో ఒక ఉన్మాదంలాంటి మానసికస్థితిలో అదంతా చేసి ఉంటుంది. ఆ అమ్మాయి మానసిక, శారీరక స్థితి గురించి మనం ఇప్పుడు చర్చించవచ్చు కానీ అదంతా ఆ అమ్మాయి తెలిసి చేసి ఉండదు," ప్రీతిని సపోర్ట్ చేస్తూ మాట్లాడింది అపర్ణ.

"నేను తప్పుపట్టడంలేదు తల్లీ! తప్పనిసరై ఓ సంబంధం పెట్టుకుంది. చదువుకుంది, జాబ్ చేస్తోంది. సింగిల్‌గా బిడ్డను పెంచుకోవచ్చు కదా. కొంచెం స్ట్రాంగ్‌గా ఉంటే బావుండేది అంటున్నా," భార్యకు మరింత వివరణ ఇచ్చాడు అరుణ్.

"అంతా జరిగాక అందరం సలహాలు చెప్తాం. అదే ఆ అమ్మాయి ముందే చెప్పి ఉంటే మన కమ్యూనిటీలోనో, గుళ్లల్లోనో ఎవరైనా సహాయం చేసేవాళ్లా? అదే ఆ క్రిస్టియన్స్ అయితే వాళ్లకు కనీసం చర్చిలో ఇలాంటి హెల్ప్ ఏదో దక్కుతుంది. మనకు అర్చనలు, అభిషేకాలు తప్ప..." మాట్లాడలేక ఆపేసింది అపర్ణ.

"మన మతాన్ని కించపర్చుకోవటానికి మన మెప్పుడూ రెడీనే," అరుణ్ మాటల్లోని వ్యంగాన్ని అపర్ణ గుర్తించకపోలేదు. అపర్ణ గుళ్లకు రాదని అరుణ్‌కి లోపలున్న కోపాన్ని ఈ రకంగా వ్యక్తం చేశాడు.

"ప్రీతి పేరుతో ఇప్పుడు మనం గొడవ పడక్కరలేదులే," అంటూ ఆ సంభాషణను పొడిగించకుండా ఆపేసింది అపర్ణ.

*

ప్రీతిని కలవాలి, కలిసి తీరాలి అనుకోవటమే తప్ప, ఎందుకు? ఏం మాట్లాడాలి? ఏం అడగాలి? ఏం చెప్పాలి? ఇవేమీ ఆలోచించలేదు అపర్ణ, జైలు అధికారుల ద్వారా ప్రీతిని కాంటాక్ట్ చేసినప్పుడు.

కలవటానికి ప్రీతి ఒప్పుకోవటంతో, అపాయింట్‌మెంట్ డేట్, సమయం, పాటించాల్సిన నియమాలతో జైలు అధికారుల నుంచి లెటరొచ్చింది. ఇప్పుడు అపర్ణలో అనేక ప్రశ్నలు, సందేహాలు, సందిగ్ధాలు. 'తనను చూసి ప్రీతి ఎలా రియాక్ట్ అవుతుంది? అసలు తనేం మాట్లాడాలి?' ఇదే ఆలోచనతో బయలుదేరింది అపర్ణ.

*

కళ్లెదుట కనిపిస్తున్న మహిళల జైలు వంక చూసింది ప్రీతి. దేశంలోనే స్త్రీలకు ఇది మొట్టమొదటి జైలు. రాష్ట్రంలోని ప్రత్యేకమైన స్త్రీల కేసులన్నీ ఈ జైలుకే రావటం వల్ల భద్రతా ఏర్పాట్లు కూడా ఎక్కువే.

పార్కింగ్ లాట్ ఎదురుగుండా ఆకుపచ్చటి లాన్. చుట్టూ చూస్తే ఒక భవనం మరో భవనానికి శత్రువుల్లా మాట్లాడుకోని భార్యాభర్తల్లా దూరం దూరంగా. కొలతల ప్రకారం పద్ధతిగా ట్రిమ్ చేసిన చెట్లు. కరడుగట్టిన నేరస్తులందరినీ లోపల బంధించినందుకు సంతోషంగా ఉన్నట్లు ఆకుపచ్చగా కనిపిస్తోంది ఆ లాన్.

మొదటిసారిగా ఈ జైలు గేటు దాటి లోపలికి వెళ్లినప్పుడు, ప్రీతికి ఎలా అనిపించి ఉంటుందన్న ఆలోచనతో నిలబడ్డ అపర్ణవంక ఆశ్చర్యంగా చూశాడు

గార్డ్. నల్లగా, పొడుగ్గా ఉన్న ఆ గార్డు మొహం గంభీరంగా ఉంది. ఆయుధాన్ని ఒక చేత్తో గట్టిగా పట్టుకున్నాడు. ఏ క్షణాన్నైనా ఇది ఉపయోగించగలనన్న ధీమా అతని కళ్లల్లో.

విజిటింగ్ లెటర్ చూపించటంతో ఐడీ చెక్ చేసి, ఆమెవద్ద ఎలాంటి ఆయుధం లేదని నిర్ధారించుకొని ఏ భవనంలోకి వెళ్లాలో చూపించాడు. ఎత్తైన జైలు గోడలు. విజిటింగ్ పాస్ తీసుకునే తతంగ మంతా పూర్తిచేసింది. అనేక కట్టుబాట్లు, ఆంక్షలు, పరీక్షల తర్వాత కొంతసేపు ఎదురుచూశాక, లోపలికి పంపారు. బూత్ ముందు కూర్చున్న కాసేపటికి ప్రీతి వచ్చింది. బూత్ దగ్గరికి రాగానే, గార్డు ఆమె చేతికున్న సంకెళ్లు తీసేశాడు. లేత నీలంరంగు దుస్తుల్లో ఉన్న ప్రీతి, ఫొటోల్లో చూసిన దానికంటే పదేళ్ల వయసు మీద పడినట్లుంది.

బూత్‌కి ఓవైపు ఖైదీలు, మరోవైపు విజిటర్స్. కొందరు స్నేహితులు, ఇంకొందరు కుటుంబ సభ్యులు. ఖైదీలకు, విజిటర్స్‌కి మధ్య గ్లాసు. సంభాషణ కోసం రెండువైపులా రిసీవర్లు. మొత్తం అన్నీ బూత్‌లకు కలిపి నలుగురు గార్డులు. వాళ్లల్లోవాళ్లు మాట్లాడుకుంటున్నారు కానీ వాళ్ల చెవులు, కళ్లు ఆ బూత్‌లని జాగ్రత్తగా గమనిస్తున్నాయి. చాలామందికి ఇదంతా అలవాటే కాబట్టి, ఎవరినీ పట్టించుకోకుండా మాట్లాడేసుకుంటున్నారు. అందరి మధ్యలో ప్రీతితో మాట్లాడటానికి అపర్ణ కొంచెం ఇబ్బందిపడింది. మీడియా జర్నలిస్టులు, యాక్టివిస్టులు, లాయర్లు ఇలా ఎవరో ఒకరొచ్చి ప్రీతితో మాట్లాడుతూనే ఉన్నా, ఆ అమ్మాయికి ఇదంతా ఇంకా అలవాటు కాలేదు.

అపర్ణ, తానే సంభాషణ మొదలుపెట్టింది. తన వ్యక్తిగత వివరాలు, పనిచేస్తున్న స్కూలు గురించి క్లుప్తంగా చెప్పింది. ఇంకేం మాట్లాడాలో తెలియలేదు.

"ఇక్కడెవరైనా ఫ్రెండ్స్ అయ్యారా?" అడిగేసాక, ఛ ఛ ఇలా అడిగానేమిటి అనుకుంది అపర్ణ.

" పెద్దగా లేదు," ప్రీతి తల దించుకొని చేతిగోళ్ల వంక చూస్తుండిపోయింది.


"కొందరు ఇన్‌మేట్స్ రఫ్‌గా ఉంటారు, రూడ్‌గా మాట్లాడతారు. 'లక్కీ ఇమ్మిగ్రెంట్స్. ఏదో ఒకటి చేసి తప్పించుకుంటా'రంటూ ఓ ఇన్‌మేట్ నన్ను కొట్టబోయింది."

"అయ్యో, వార్డెన్‌కి కంప్లైంట్ చేయక పోయావా?" ఇంకేం చెప్పాలో తెలియలేదు అపర్ణకు.

"అలాచేస్తే కక్షకట్టి ఇంకా ఎక్కువ ఏడిపిస్తారట," ప్రీతి మొహంలో భయం. "నేనెప్పుడూ కనిపించినా, 'కోట్ హేంగర్, కోట్ హేంగర్' అని ఓ అమ్మాయి గట్టి గట్టిగా అరిచేది. మిగతావాళ్లంతా చప్పట్లు కొడుతూ వంత పాడేవాళ్లు. అది నన్నే అని మొదట తెలియలేదు. రెండు, మూడుసార్లు అలా జరిగాక అది నా నిక్‌నేమ్ అని అర్థమైంది," ప్రీతి మొహంలో బాధ.

"నాకర్థం కాలేదు. అదేం పేరు?"

"మొదట నాక్కూడా అర్థం కాలేదు. ఇంకో ఇన్‌మేట్ చెప్పింది, అది ఇల్లీగల్ అబార్షన్‌కి నిక్‌నేమ్‌లాంటిదట. ఒకప్పుడు ఆడవాళ్లు ఈ కోట్‌హేంగర్స్‌ని, కుట్లు, అల్లికలకు వాడే పొడుగాటి సూదుల్ని వాడి అబార్షన్ చేసుకునే వాళ్లట. చాలా ఏళ్ల క్రితం న్యూయార్క్‌లో ఒకమ్మాయి కోట్ హేంగర్‌తో ఇంట్లో అబార్షన్ చేసుకునే ప్రయత్నం చేస్తే, వజైనాలో అది ఇరుక్కుపోతే



అలాగే ఆస్పత్రికి వెళ్లిందట," చెప్తుంటేనే కళ్లమ్మట నీళ్లు తిరిగాయి. ఆ రాత్రి తాను పడిన నరకయాతన మళ్లీ గుర్తొచ్చింది ప్రీతికి.

వింటున్న అపర్ణ వణికిపోయింది. ఆమె కళ్లల్లో కూడా నీళ్లు.

కొన్ని క్షణాలు ఇద్దరికీ ఏం మాట్లాడాలో తెలియ లేదు.

అపర్ణ మాట్లాడటం మొదలుపెట్టింది.

"నాకప్పుడు 18 ఏళ్లు. ఇంటర్ సెకండియర్. కాలేజీ ప్రేమ. స్నేహితులతో పిక్నిక్ అని అబద్ధం చెప్పి అతనితో వెళ్లాను. ఇద్దరం దగ్గరయ్యాం. ఇష్టపడ్డ వాడితో తొలి అనుభవం బావుంటుంది కానీ అదక్కడి తో ఆగిపోదు. ఫలితం మరో నెలకు తెలిసొస్తుంది. సంతోషమంతా కరిగి నీరైపోతుంది. 'ఒక్కసారి కలిసి నంత మాత్రాన కడుపు రాదని' అతను చెపితే నమ్మాను. మొదట్నుంచీ నాకు పీరియడ్స్ సరిగా రావు. ఒక్కోసారి బ్లీడింగ్ కనిపించి ఆగిపోతుంది. అందుకని పెద్దగా పట్టించుకోలేదు. నాలుగు నెలలైనా రాక పోవటంతో అమ్మ డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లింది. అప్పటికి నాకు అయిదో నెల. అమ్మ కొట్టింది, తిట్టింది, ఏడ్చింది, మొత్తుకుంది. అయితే అమ్మ చదువుకుంది. బ్యాంక్ ఎంప్లాయీ. చాలా విషయాలు తెలుసు. గైనిక్ సమస్యల గురించి కూడా. అబార్షన్ విషయంలో ఏమైనా తేడా జరిగితే ఒక్కోసారి మళ్లీ కడుపు రాదట. అందుకనే కాబోలు అమ్మ ఆ విషయంలో చాలా జాగ్రత్త తీసుకుంది. చదువు ఒక్క ఏడాది కూడా ఆగిపోవటానికి ఒప్పుకోలేదు. ఉద్యోగా నికి సెలవుపెట్టి వేరే రాష్ట్రంలోని కాలేజీలో చేర్పించి ఆస్పత్రిలో డెలివరీ చేయించింది. అక్కడందరి దృష్టిలో నేను వివాహితను. అప్పుడే అమ్మ నాకు, జీవితం గురించి, సెక్స్ గురించి, మన శరీరాల గురించి ఎన్నో చెప్పింది. నాకు పుట్టిన ఆడపిల్లను చూపించి మొదటి పాలు పట్టించింది. అదేరోజు పిల్లల్లేని ఓ జంట వచ్చి పాపని దత్తత తీసుకున్నారు. వాళ్లెవరు అన్న వివరాలు మాత్రం నేనెంత ఏడ్చినా మా అమ్మ ఆ తర్వాత కూడా నాకెప్పుడూ చెప్పలేదు. అయిదేళ్ల క్రితం అమ్మ చనిపో యింది ఇంకెప్పటికీ నేను నా కూతుర్ని కలవలేను," అపర్ణ గొంతు బొంగురుపోయింది. ఏడుపుని ఆపే ప్రయత్నం కూడా చేయలేదు.

"తర్వాత ఒళ్లు దగ్గర పెట్టుకొని బీఎస్సీ పూర్తి చేశాను. పెళ్లయ్యాక ఇక్కడికొచ్చాం. బాబు మిడిల్ స్కూల్లో చదువుతున్నాడు. వాడు కడుపులో పడటా నికి నాకు చాలా ఇబ్బందైంది."

అరుణ్‌కి కూడా తెలియని విషయాన్ని ప్రీతికి చెప్పుకుంది.

ఇద్దరి మనస్సులు భారంగా మారాయి.

అపర్ణ తన కథ చెప్పడంతో, తనకు తెలియ కుండానే ప్రీతికి ఆమె ఒక స్నేహితురాలిగా అనిపిం చింది

"మీ అమ్మలాంటి వాళ్లు నాకూ ఉంటే బావుం డేది."

"జరిగింది కేవలం నీ తప్పుకాదు. ఇక్కడి చట్టాలు మరీ కఠినం. మన శరీరాల మీద మనకంటే రాజకీయ పార్టీల పెత్తనం, అధికారం ఎక్కువ. ఆ గేమ్‌లో నువ్వొక పావు. అంతే."

"మా అమ్మ వాళ్లిక్కడికొచ్చి చూశారు. నాకేం జరిగిందో అనే దానికన్నా, పరువు పోయిందన్న బాధే వాళ్లల్లో నాక్కనిపించింది. అతను మాత్రం రాలేదు."

ప్రీతి మాటల్లో వేదనను అర్థం చేసుకుంది అపర్ణ.

"నువ్వు విడుదలవుతావన్న నమ్మకముంది నాకు. నీ ఫ్యూచర్ గురించి ఆలోచించుకో. నీ గురించి ఆలోచించే ఒక ఫ్రెండ్ ఉందని మర్చిపోకు," చేతిని గ్లాసు మీద ఉంచింది తాకుతున్నట్లు.

విజిటింగ్ సమయం అయిపోయింది.

"మళ్లీ వస్తారా?"

వస్తానన్నట్లు తలూపింది అపర్ణ.

ప్రీతి చేతికి మళ్లీ సంకెళ్లు, లోపలికి తీసుకెళ్ల టానికి.

'ఈ శృంఖలాలు ఎప్పటికి తెగుతాయో,' అను కుంటూ వెనక్కు మళ్లింది అపర్ణ. ❋

# మరో ప్రయాణపు జ్ఞాపకాలు

వీణ అంటే నాకు చాలా ఇష్టం.

ఫ్లూటు అన్నా ఇష్టమే.

నా సినిమా పాటల్లో ఈ రెండు వాయిద్యాలకి సంబంధించిన మ్యూజిక్ బిట్లు చాలా ఎక్కువుంటాయి. మా ఇళయరాజాగార్ని అడిగి మరీ చేయించుకున్న సందర్భాలు చాలా వున్నాయి.



ఇళయరాజాగారి ఆర్కెస్ట్రాలో వీణ వాయించే తమిళియన్ పార్థసారథీ నేనూ 'ఒరే' అంటే 'ఒరే' అని పిల్చుకునే ఫ్రెండ్సుమి. తర్వాత దేవి అనే అమ్మాయీ ఇంకా ఎవరో వచ్చేరుగానీ ఆ రోజుల్లో ఇళయరాజా గారి పాటల్లో పాచా (పార్థసారథి) గాడు వాయించిన వీణ బిట్లే కోకొల్లలు.

"నువ్వు బంగ్లా కట్టరా, పౌర్ణమినాడు మీ మేడ మీద తెల్లటి పరుపేసుకుని నేను వీణ వాయిస్తాను. ఆ వెన్నెల్లో నువ్వొక్కడివే ప్రేక్షకుడివి," అనేవాడు. అద్భుతమైన ఆ దృశ్యం ఊహించుకుంటానే అలా గుండిపోయేను తప్ప బంగ్లా కట్టలేకపోయేనా చెన్నైలో.

*శంకరాభరణం* రోజుల్లో మా గురువు శ్రీ కె. విశ్వనాథ్‌గారికి ఎవరో వీణ గిఫ్ట్ ఇస్తే వారింటికెందుకో వెళ్లిన నేను ఆ వీణనే చూస్తూ వుండిపోయేను. పసుపూ గాకుండా బంగారం గాకుండా అదేదో అద్భుతమైన రంగు. ఎవరో చెప్పేరు అది 'బొబ్బిలి వీణ' అని.




# బొబ్బిలి కోట బొబ్బిలి వీణ

పాచాగాడ్ని కలిసినప్పుడు, "ఏంట్రా బొబ్బిలి వీణ స్పెషాలిటీ?" అన్నాను.

"పనసచెక్కతో చేస్తార్రా దాన్ని. ఆ చెక్కలో మ్యూజిక్ సౌండింగ్ చాలా బాగుంటుంది. రికార్డింగ్ థియేటర్స్‌లో అకాస్టిక్స్ మొత్తం పనసచెక్కతోనే చేస్తారుగదా," అన్నాడు.

అపుడనుకున్నాను, 'బొబ్బిలి వెళ్లి ఆ పనస చెక్కతో వీణ తయారుచేసే ఇండస్ట్రీని ఒకసారి చూసి రావాలి. ఆ బొబ్బిలి వీణ ఒకటి కొని పాచాగాడికి గిఫ్ట్ ఇవ్వాలి,' అని.

నా జీవితంతో అనుకున్నదేదీ చెయ్యలేను. అలాగ చెయ్యలేకపోయిన వాటిల్లో ఈ బొబ్బిలి వెళ్లి వీణ తయారీని చూడ్డం కూడా.

చాలా ఏళ్లు గడిచిపోయినియ్యి... లాస్టియర్ ఒక సినిమా లొకేషన్స్ చూడ్డానికెళ్లినప్పుడు బొబ్బిలి వెళ్లాను గానీ వీణలు తయారుచేసేది బొబ్బిలికి దూరంగా వున్న గొల్లపల్లి అనే గ్రామంలో అన్నారు.

అక్కడికెళ్లాలంటే చాలా టైమయిపోద్ది. చిక్క వరం జమీందారుగారి కోట ఒకటి చూడాలి ముందు అని అక్కడికి బయల్దేరిన మేం ఆ కోటలోంచి బయటి కొచ్చేటప్పటికి చీకటి పడిపోయింది. వెంటనే విజయ నగరం బయల్దేరాల్సొచ్చింది.

నూరు ఆరైనా ఈసారక్కడికి వెళ్లి తీరాలన్న పట్టుదలతో వున్న నేను భీమిలి మిత్రుడైన రాజేంద్ర ప్రసాద్ వర్మని పట్టుకున్నాను.

పొద్దుటే భీమిలిలో బయల్దేరిన మేం తగరపు వలస, విజయనగరం, గజపతినగరం దాటుకుంటా రామభద్ర పురం జంక్షన్‌కొచ్చేక, "సాలూరు వెళ్లే రోడ్లో భోజనం బాగుంటది," అన్నాడు వర్మగారు.

"అయితే మధ్యాహ్నం లంచ్ అక్కడ చేద్దాం," అన్నాను.

"ఎలాగా వచ్చేం గాబట్టి ముందు కోట చూసేద్దామా?"

"ఆ కోట చరిత్ర మళ్లీ వింటా అందులో వున్న పురాతన వస్తువుల్ని ఫొటోలు తీసుకోవాలని ఎవరి కుండదూ పదండి."

"అయితే ముందు ఈ కుడిపక్క లోపలున్న బొబ్బిలిరాజుల గెస్ట్‌హౌస్ చూద్దాం," అని వర్మ అనడంతో బయల్దేరాం.

ఎకరాల లాన్‌లో వున్న ఆ గెస్ట్‌హౌస్‌ని దూరం నించి చూస్తుంటే తాజ్‌మహల్నే ఇంకో మోడల్లో కట్టినట్టనిపించింది.

లోపలికెళ్లేం. "ఆపక్కకెళ్లకూడదు... ఈపక్కకి తిరక్కూడదు," అంటా హడావుడి చేస్తున్న ఇన్‌చార్జ్‌కి ఐదొందలిచ్చేటప్పటికి ఇంకేం మాటాడకుండా అన్ని తలుపులూ తీసేసేడు.



బొబ్బిలికోటలో ఒక పురాతన భవనం

ఏమూల చూసినా ముస్లిం కల్చర్. గుమ్మాలపైన ఆర్చీలకి ముదురు రంగు టద్దాలు. ఎక్కడ చూసినా ఆ కాలం నాటి సామాన్లు, ఇంగ్లీషు దొరల్తో ఈ దొరలు తీయించుకున్న ఫొటోలు. ఎక్కువగా ముద్దొచ్చే ఒక బాలదొర పెయింటింగ్‌లు.

"వీణలు తయారుచేసే ఇండస్ట్రీ చూద్దావనొచ్చిన మీకు ఇవన్నీ చూపించి డిస్టర్బ్ చేస్తున్నానా సార్?"

"లేదు వర్మగారూ."

అక్కడ చూడ్డం అయ్యేక బొబ్బిలి

ఊళ్లోకెళ్తే ఆ గ్రామం మధ్యలోనే వుంది కోట.

"మనం విన్న ఆ పెద్ద బొబ్బిలి చరిత్రతో చూసుకుంటే చాలా చిన్న కోటలాగ లేదిదీ?" అన్నారు వర్మ.

కోటనే చూస్తా నవ్విన నేను, "నా మనసుని చదివేసి మాటాడ్తున్నారు," అన్నాను.

కోట ముందు ట్రాఫిక్కు. వెళ్తా వస్తున్న జనాలు, ఆటోలూ బళ్లూ క్రాస్ చేసుకుంటా లోపలికెళ్లాం. ఈశాన్యం లో కోటకి సంబంధించిన సంస్థానా దీశుల భవంతుల వేపెళ్తుంటే ఆపిన వాచ్‌మేన్‌లు ఆ పక్కకెళ్లకూడదంటా ఇంకో దారి చూపించేరు.

అటెళ్తే విశాలమైన స్థలంలో శిథిలావస్థలో వున్న కోట కనిపించింది. ఒక మూల పొడుగాటి షెడ్డు, అందులో ఒక కాలం నాటి ముప్పై కార్లు, నడపడానికి పనికొచ్చేలా ఒకటీ లేని బళ్లు చూస్తుంటే హైదరాబాద్ నాచారంలో వున్న రామకృష్ణా సినీ స్టూడియోస్‌లో రామారావుగారు వాడిన ఆనాటి కార్లు గుర్తొస్తున్నాయి.

"కోట చూడాలనుకుంటే పాత బంగ్లాలో గంగ రాజు అనుంటాడు," అంటా ఆ బంగ్లా దారి చూపిం చాడో మనిషి.

ఆపక్కకెళ్తే ఆ గంగరాజు చెక్కమెట్లెక్కించి పైకి తీసుకెళ్లేడు. శ్లాబ్ కూడా చెక్కే. నడుస్తుంటే ఎప్పుడూ వినని అదోలాంటి చప్పుళ్లొస్తుంటే నా దగ్గరున్న 'కూలిపోయిన కోటలో జరిగే ప్రేమకథ' గుర్తుకొస్తుంది.

వెళ్తుంటే వెలుగుకంటే చీకటే ఎక్కువగా పరుచుకునుంది. చిత్రమైన ఏదో హోరు.

ఆ వెలుగు చీకట్లలో గోడలకి పాతకాలం నాటి ఫొటోలు. వాటి కింద సంస్థానాధీశుల పేర్లున్నాయి. ప్రతి పేరు కిందా రంగారావు అన్న పేరుంటా అలా అయిదారు తరాలోళ్ల ఫొటోలూ పేర్లూ వున్నాయి. చంపిన పులి మీద కాలేసి ఠీవిగా నిలబడ్డ రాజావారు. కింద వివరాలు రాసి లేవుగానీ ఆయనే మొట్టమొదటి



కోటలో మ్యూజియం

రంగారావు అనుకున్నాం.

ఇంకా బ్రిటీష్‌రాణితో ఫొటో, ముఖ్యమంత్రి హోదాలో వున్నప్పటి పి.వి. నరసింహారావుగారితో ఫొటో ల్లాంటివి చాలా వున్నాయి.

ఆనాడు వాడిన కత్తులూ కటార్లూ యుద్ధసామగ్రి గోడలకి ఒబ్బిడిగా తాపడం చేసేసేరు.

అక్కడున్న చాలా సామాన్లతో పాటున్న ఒక కుర్చీ అలంకారానికి అక్కడుందేమో అనుకున్నాంగానీ దాని కిందిలా రాసుంది. ఆ కుర్చీ పక్కన చిన్న తూనిక యంత్రంలాగ ఆ కుర్చీలో కూర్చున్నవాళ్లని తూస్తుం దది.

మాతో పాటొచ్చిన రవణగారు, "ఫొటోలు తీసు కోవచ్చా?" అంటే తీసుకొమ్మన్నాడు గంగరాజు.

తియ్యడం మొదలెట్టిన రమణగారు, "తాండ్ర పాపారాముడుగారి ఫొటో లేదా?" అన్నాడు.

అప్పటికి కెమెరాల్లేవు గాబట్టి ఆనాటి చిత్ర కారులు గీసిన ఊహా చిత్రం ఉందని చిన్న ఫొటో చూపించి ఈ ఊరి పార్కులో పెద్దవిగ్రహాన్ని నిలబెట్టే రని చెప్పేడు.

ఆలోపల చాలాచోట్ల కలతిరిగి ఆ అనుభూతి తోనే కోట బయటికొచ్చి వెళ్తున్న ఆటోనాపి, 'గొల్లపల్లి,' అనెక్కాం.

నా చిన్నప్పుడు అంటే డెబ్బైమూడు, డెబ్బై

నాలుగు ప్రాంతాల్లో చూసిన బొబ్బిలి గ్రామానికీ ఇప్పుడు చూస్తున్న బొబ్బిలి గ్రామానికీ యోజనాల తేడా. అమాయకంగా ఆ శ్రీకాకుళం యాసలో మాటాడే జనం లేరు. కట్టూ బొట్టుల్లో చాలా తేడా లొచ్చేసినియ్యి... పొదరిళ్లలాంటి ఆ తాటాకిళ్లు, బంగళా పెంకుటిళ్లు లేవు. అసలుకొస్తే అప్పటి అందాలే లేవు. అసలా మనుషులు లేరుగాక లేరు... ఆ పేదరికం తప్ప.

ఆ గొల్లపల్లిలో బలహీనవర్గాల కాలనీ దాటి లోపలికెళ్తే పెద్ద పెద్ద నీడలు పరుచుకుపోయిన ముసలి చింతచెట్లు, ఊడిపోయిన గేటూ, పాడయిపోయిన షెడ్లూ పలకరిస్తా కనిపిస్తే లోపలికెళ్లేం.

అయిదారుగురు మనుషులు తలెత్తకుండా వాళ్లు చేసుకుంటున్న పనిలో లీనమైపోయున్నారు. వీణకి సంబంధించిన పార్టులు ఒకోడూ ఒకోటి చెక్కుతున్నారు. వాళ్లకి కాస్త దూరంగా పెద్ద పెద్ద పనస దిమ్మలు పడున్నాయి. ఇంకో పక్కన వాయించడానికి పనికి రాకుండా కేవలం అద్దాల బీరువాల్లోనూ షోకేసుల్లోనూ మాత్రమే పెట్టుకోడానికి పనికొచ్చే చిన్ని చిన్ని బొమ్మ వీణలు చాలా కనిపించినియ్యి.

వాటినే తేరపార చూస్తా మూలున్న పెద్ద వీణని కిందా మీదా చూస్తున్న మా దగ్గరకొచ్చినా మనిషి కొనుక్కోడానికొచ్చేమనుకుని చాలా చెప్తుంటే, "మీ పేరేంటి?" అన్నాడు వర్మగారు.

"సర్సిద్ధి సుధాకర్," అన్నాడతను.

"మేం వీణల గురించి తెల్సుకోడానికొచ్చాం తప్ప కొనిక్కోడానికి రాలేదు. కాసేపు చేసుకుంటున్న పన్లాపి మాతో మాటాడ్డం కుదురుద్దా?" అన్నాడు వర్మ.

మూలపడున్న చెక్క పీటలు తెచ్చుక్కూర్చోమని గోడకి తగిలించున్న షర్టు తొడుక్కొచ్చి, "అడగండి మరి?" అన్నాడు.

"అసలు బొబ్బిలిలోనే వీణలు తయారు చెయ్యడానికి కారణమేంటి?" అన్నాడు వర్మ.

"మూడు వందల సంవత్సరాల క్రితం బొబ్బిలి సంస్థానాధిపతి రంగారావుగారికి ఎవరో వీణ ఒకటి గిఫ్ట్ ఇచ్చేరంట. అదాయనకి బాగా నచ్చెయ్యడంతో ఇది మనవాళ్లు ఎందుకు తయారుచెయ్యరు అంటా ఆ స్థానంలో వడ్రంగి పనిచేసే మా ముత్తాత సర్వసిద్ధి అప్పలస్వామిని పిలిపించి అడిగారంట.

"దాంతో పనిలోకి దిగిన అప్పలస్వామి వారం రోజులు కష్టపడి ఆ వీణలాంటి ఇంకో వీణని తయారు చేసేరుగానీ, సంగీతం తెలీకపోడం వల్ల మెట్లు కట్టి తీగలు బిగించి శృతి చెయ్యడం రాలేదంట ఆయనకి. దాంతో తమిళనాడునించి పిలిపించిన ఒక సంగీత విద్వాంసుడి సూచనల్తో మెట్లుకట్టి ఆయన తెచ్చిన తీగలు బిగించి ఇస్తే శృతి చేసిన విద్వాంసుడు ఈ కొత్త వీణని పలికించేటప్పటికి పనసచెక్కతో చెయ్యడం వల్ల అద్భుతమైన సౌండు. అప్పట్నించీ బొబ్బిలి, వీణలకి కేంద్రం అయిపోయింది."




వాళ్ల వీణల వర్క్‌షాప్

వర్మగారు చాలా సీరియస్‌గా రాసుకోడం, మాకూడా వచ్చిన రవణ చేతిలో కెమెరాతో పాటోలు తియ్యడం లాంటివి చేస్తుంటే ఏవనుకున్నాడో ఆ సుధాకర్ ఇంకాస్త శ్రద్ధగా చెప్పడం మొదలెట్టేడు.

"మా ఇంటిపేరు సర్వసిద్ధి. సర్వసిద్ధి వంశం వాళ్లందరికీ ఆనాటి నించీ ఈనాటివరకూ ఈ బొబ్బిలి వీణలు తయారుచెయ్యడమే ప్రధాన

వృత్తి అయిపోయింది. మా దగ్గర నేర్చుకున్న మా వాళ్లలో కొందరు ఇక్కడికి పది కిలోమీటర్ల దూరంలో వున్న పెదరావాడ వెళ్లిపోయి అక్కడ తయారు చేస్తున్నారు వీణల్ని.

"వీణ తయారుచెయ్యడానికి పనసచెక్క వాడతారని మీకు తెల్సే వుంటది. ఆ పనసచెట్టుకి ఏభయ్యేళ్ల వయసుండి చేవదేరుండాలి. అప్పుడే వీణకి కరక్టు సౌండొస్తుంది. అయితే, ఆ చెట్లు దొరకడం చాలా కష్టంగా వుంది మాకు. అడివిలోపలెక్కడో దొరికే వాటిని తీసుకురాడానికి పోలీసులూ, ఫారెస్ట్‌డిపార్ట్ మెంటోళ్లు చాలా ఇబ్బందులు పెడ్తున్నారు.

"ఒక వీణ తయారుచెయ్యడానికెంత ఖర్చవు తుందీ?"అడిగిన వర్మగారి ప్రశ్నకి సమాధానంగా,

"పద్దెనిమిది వేల అయిదొందలు ఖర్చవుతుంది. అందులో మూడువేలు కలపకి అయితే, ఇంకో మూడువేలు మెటీరియల్ కవుద్ది. దాన్ని తయారు చేసిన మనిషికి మిగతాది మిగులుద్ది. ఎందుకంటే ఒక వీణ అదేపనిగా కూర్చుని తయారుచెయ్యడానికి నెలరోజులు పడ్తుంది మరి."

"మీకందరికీ సంగీతం తెల్సా?" అడిగారావర్మ.

"తెలీదు. ఆకారం వరకూ చేస్తాం. మెట్లు కట్టడం, బొంబాయి నించి తెప్పించిన తీగలు అమర్చి శృతి చెయ్యడం మాలో సంగీతం తెల్సిన సర్వసిద్ధి చినసూర్యారావు చేస్తాడు."

మోచేతి పొడుగున్న బుల్లి వీణలు చూపిస్తూ, "ఇవేంటి?" అన్నాం.

"ఇయ్యన్నీ బొమ్మ వీణలు. వీటిల్లో నాలుగు రకాలు తయారుచేసి విశాఖపట్నంలో లేపాక్షి ఎంపో రియం వారికిస్తుంటాం. అక్కడ్నించి మిగతా బ్రాంచీ లకి పంపిస్తుంటారాళ్లు. ప్రస్తుతం ఇదే మా ప్రధాన ఆదాయం."

అక్కడ ఆడోళ్లు కూడా కనిపిస్తే, "వాళ్లేం చేస్తారు?" అన్నాడు వర్మ.

"ఆ ముగ్గురి పేర్లూ సర్వసిద్ధి తులసీబాయి, జానకి, శ్యామల. మొత్తం వీణ తయారయ్యేకా ఫినిషింగ్ పన్లు చేస్తుంటారీళ్లు."

"మీ జీవితాలెలా సాగుతున్నాయి... హేపీగానే వున్నారా?"

"మేం ఉంటున్న ఈ స్థలం ఎకరంన్నరలో ఉంది. డిఆర్‌డిఏ వాళ్లు దీన్ని కొనేసి ఈ షెడ్డూ, పని చేసుకునే సామాన్లు మాకిచ్చేరు. ఇరవై అయిదు మందితో శారదా సొసైటీని ఏర్పాటు చేసుకుని పన్లు చేసుకుంటున్న మాలో కొంతమందికి నెలకి అయి దొందలు పెన్షన్ ఇస్తున్నారు. ఈ ఏరియాలోనే మాకం దరికి పర్మనెంటుగా ఇళ్లు కట్టివ్వాలని బతిమాలు కుంటున్నాంగానీ ఎవరూ మమ్మల్ని పట్టించుకోడం లేదు..." అంటున్న సుధాకర్ మాటల్లో నిర్లిప్తత లాంటిది కనిపించింది.

ఆలోచిస్తూ కళ్లు మూసుకున్నా రాజేంద్రప్రసాద్ వర్మ, "నెలకి ఎన్ని వీణలు అమ్మకాలు జరుగు తుంటాయి?" అన్నాడు.

అది విని పన్లు చేసుకుంటున్న జనాలు చిత్రంగా చూసేరు.

గుమ్మంలోంచి ఆకాశంలోకి చూసినా సుధాకర్, "నెలకి ఒక్క వీణ కూడా ఆర్డర్ రావడం లేదండీ. అమెరికాలో వున్నవాళ్లు నాలుగైదు నెలలకి ఒక వీణ ఆర్డరు చేసెళ్తారంతే," అన్నాడు.

అదోలాగయిపోయింది వింటున్న నా మనసు.

మన వీణ... బయట ఇంత గొప్పగా ఇన్ని కథలుగా చెప్పుకుంటున్న మన బొబ్బిలి వీణ పరిస్థితి ఇదా?

*

ఇదే మాట నా చెన్నై ఫ్రెండ్ పార్థసారథితో అంటే, "అవున్రా వంశీ!..." అంటా ఆగి, "ఇప్పుడొస్తున్న కుర్ర మ్యూజిక్ డైరెక్టర్లు చేస్తున్న సినిమా సంగీతంలో కూడా వీణ పార్ట్ చాలా తక్కువగా వుంటుంది. నాకు సినిమాల్లో పని తక్కువవడం వల్లే యు.ఎస్‌లో వుండే వాళ్లకి ఆన్‌లైన్‌లో వీణ ట్యూషన్స్ చెప్పుకుంటు




*వీణ విద్వాంసుడు, నా తమిళ మిత్రుడు పార్థసారథి*

న్నాను," అంటుంటే ఆ గదిలో వున్న ఆ పాతకాలం నాటి వీణని చూసి, "ఈ వీణ కథేంట్రా పాచా?" అన్నాను.

ఆ వీణ దగ్గరకెళ్లి చాలా ప్రేమగా దాన్ని తడిమి దణ్ణవెట్టుకున్న పాచా, "ఇది మా తాతల కాలం నాటిదిరా... ఇది వాయించే మా తాతగారూ, మా నాన్నగారూ కుటుంబాన్ని పోషించారంట. ఇప్పుడిది వాయించే నా కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. మా అబ్బాయి రాఘవేంద్ర కూడా ఇదే వాయిస్తున్నాడు," అన్న ఆ పార్థసారధి ఆమధ్య ఒక కన్నడ సినిమాలో నేపథ్య సంగీతం (ఆర్.ఆర్) వాయించడానికి బెంగళూరు చాముండేశ్వరీ స్టూడియోకెళ్లాడు.

లంచ్ టైములో నీలం ముఖమల్ గుడ్డకప్పిన ఆ పాత వీణని భుజమ్మీద పెట్టుకుని నడుస్తున్న వాడల్లా మెట్లు దిగుతూ కాలు జారి బోర్లాపడప్పుడు భుజమ్మీదున్న ఆ పాతకాలం నాటి వీణ కిందపడి అడ్డంగా విరిగి రెండు ముక్కలయిపోయింది.

కొందామంటే ఈ జన్మకి దొరకని దాన్నే చూస్తూ ఏ చప్పుడూ చెయ్యకుండా ఏడుస్తున్న ఆ సంగీత విద్వాంసుడు ఆర్. పార్థసారధిని చూసిన అక్కడి జనం కూడా ఏడ్చేరండి.



# Enjoy Araku Boomi Instant Coffee

- Arabica Beans from Araku Valley
- Award Winning Beans
- Quality Highly Ranked by Specialty Coffee Association
- No Chicory. 100% Pure Coffee
- Tastes like Filter Coffee

**Available at your local Indian stores.**

araku boomi instant coffee




wecare@boomicoffee.com
boomicoffee.com



# కొసరి పాటలు కొసరాజు

***కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీతప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.***

***కొసరాజు రాఘవయ్యగారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు' సినిమాతో గానీ జరగలేదు. 'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారితీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.***

***మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.***

## వి. రామచంద్రరావు సినిమాలు

ఎన్టీఆర్, ఏయన్ఆర్‌ల తరవాత తరం హీరోల్లో కృష్ణ కథానాయకుడిగా వచ్చిన సినిమాల్లో చెప్పుకోదగ్గ కొసరాజు పాటలు కొన్ని కనబడతాయి. అరవయ్యవ దశకం చివరి నుండి మొదలుపెట్టి 1980 ప్రాంతాల వరకూ ఫార్ములా హాస్యగీతాలే కాకుండా జనరంజకమైనవి, వైవిధ్యంగలవి వీటిలో వచ్చాయి.

ఈ క్రమంలో 1967-74 మధ్యకాలంలో కృష్ణతో ఏకంగా 13 సినిమాలు తీసిన వి. (ఓరుగంటి) రామచంద్రరావుగారిని ఒకసారి గుర్తుచేసుకుందాం. తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట తాలూకా లక్ష్మీపోలవరం గ్రామానికి చెందిన రామచంద్రరావు చిన్నతనం నుంచీ అభ్యుదయ భావాలు గలవారు. విద్యార్థి రాజకీయాలలో చురుగ్గా ఉండేవారు. వ్రాతపత్రికలు నడిపేవారు. విరామచంద్, నయాగరా పేర్లతో విరివిగా కవితలు వ్రాసేవారు. స్కూల్లో, కాలేజిలో నటుడిగా, దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు.

మద్రాసులో విద్యార్థిగా ఉన్న రోజుల్లో ఒక నాటక పోటీలో రామచంద్రరావు దర్శకత్వం చేసిన అంతర్యుద్ధం నాటకానికీ, దర్శకుడిగా ఆయనకూ బహుమతులు లభించాయి. ఆ పోటీలో పాల్గొన్న తాపీ చాణక్యకు రామచంద్రరావు ప్రతిభ నచ్చటంవల్ల రోజులు మారాయి (1955) సినిమాకు చాణక్యకు సహాయకుడిగా పనిచేసే అవకాశంతో రామచంద్రరావు సినీప్రవేశం జరిగింది. కొసరాజు కలంబలంతో రామచంద్రరావుకు పరిచయం ఇక్కడినుండే మొదలై ఉండాలి.

ఆదుర్తి సుబ్బారావుగారు తీసిన *తేనె మనసులు* (1965)తో కథానాయకుడైన కృష్ణను తారాపథానికి తీసుకెళ్లినది సుందర్‌లాల్ నహతా, డూండీ నిర్మించిన *గూఢచారి 116* (1966). ఈ సినిమాకు వి. రామచంద్రరావు అసోసియేట్ దర్శకుడిగా పనిచేశారు. ఇందులో ప్రధాన పాత్రలు పోషించిన వారిలో నెల్లూరి కాంతారావు కూడా ఉన్నారు.



నెల్లూరి కాంతారావు పహిల్వాన్ అంటే నర్తనశాలలో జీమూత మల్లుడు వేసినాయన అని

చెప్తే చాలామందికి గుర్తురావచ్చు. నిజజీవితంలో వస్తాదుగా శరీరాన్ని పెంచి పోషించి పర్వతకాయుడైన నెల్లూరి కాంతారావు సినిమాల్లో నటించడమే కాకుండా టైగర్ ప్రొడక్షన్స్ పేరిట కొన్ని సినిమాలు కూడా నిర్మించారు. వి. రామచంద్రరావుకు దర్శకుడిగా అసాధ్యుడు (1968) సినిమాద్వారా మొదట అవకాశం ఇచ్చింది ఈయనే. అదే సమయంలో ఆయనను డూండేశ్వర రావు మరపురాని కథ (1967) దర్శకుడిగా కూడా తీసుకున్నారు.


రెండూ విజయవంతమైనా మరపురాని కథ ముందు విడుదలై వి. రామచంద్రరావు దర్శకత్వం చేసిన మొదటి సినిమాగా రికార్డులకెక్కింది. ఈ సినిమాల నుంచీ కృష్ణతో ఆయనకు అనుబంధం కూడా బలపడింది.

1973లో కృష్ణ, ఆయన సోదరులు పద్మాలయా పతాకంపై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మల్టీస్టారర్ దేవుడు చేసిన మనుషులు ఎన్టీ రామారావు, ఎస్వీ రంగారావు, కృష్ణల కలయికలో, వి. రామచంద్రరావు దర్శకత్వంలో, అఖండ విజయం సాధించింది. అదే సంవత్సరం *గంగ-మంగ* సినిమాతో విజయా సంస్థ దర్శకుల జాబితాలో చేరిన అరుదైన గౌరవం వి. రామచంద్రరావును వరించింది.

ఆ సమయంలోనే మొదలు పెట్టిన పద్మాలయా వారి కళాఖండం అల్లూరి సీతారామరాజు (1974) షూటింగ్ ఎక్కువ జరగకముందే, నలభయ్యారేళ్లకే హృద్రోగంతో అకాలంగా ఈ లోకాన్ని వీడిన రామ చంద్రరావుకు నివాళిగా, ఆ సినిమాను తాను పూర్తిచేసి, దర్శకుడిగా వి. రామచంద్రరావు పేరుతోనే విడుదల చేసి, తన సహృదయతను చాటుకున్నారు కృష్ణ.

## 2

వి. రామచంద్రరావు తీసిన చాలా సినిమాల్లో కొసరాజు పాటలు ఉన్నాయి. ఎక్కువమందిలాగా కేవలం ఒక్క హాస్యగీతాలకు ఆయనను పరిమితం చేయకుండా కొన్ని అర్థవంతమైన, ప్రత్యేకమైన పాటలు కొసరాజుతో వ్రాయించుకున్నారు రామచంద్రరావు.




మరపురాని కథలో కథానాయకుడు రఘు (కృష్ణ)ది ఉదాత్తమైన పాత్ర. అక్కినేని చేయాల్సిన పాత్ర పొరబాటున కృష్ణకు దక్కిందా అనిపిస్తుంది. ఒకనాటి రాత్రి గురజాడ మహాకవి దేశభక్తి గీతం చదువుకుంటూ అలాగే నిద్రలోకి జారిన రఘు కలలో 'గంగా యమునా తరంగాలలో సుందర నందన మధువనాలతో సౌభాగ్య

*గంగా యమునా తరంగాలతో*
*సుందర నందన మధువనాలతో*
*సౌభాగ్యముతో కళకళలాడే*
*ఎంత చక్కనిది మనదేశం!*
*ఎంత చక్కనిది మనదేశం!!* ॥గంగా॥
*కన్నుచెదురు పంజాబు గోధుమల*
*చెన్నపురికి అందించెదము*
*నేయిగారు నెల్లూరు బియ్యమును*
*నేస్తముగ చెల్లించెదము*
*కాశ్మీరునగల కమ్మని కస్తూరి*
*గంపలకొలదిగ తెచ్చెదము*
*బ్రహ్మపుత్ర కావేరీ నదులకు*
*బాంధవ్యమును కలిపెదము*
*కులమత భేదములరయక శ్రమతో*
*బంగారము పండించెదము* ॥గంగా॥



ముతో కళకళలాడే ఎంత చక్కనిది మనదేశం' అని తానే గురజాడగా మారి ఒక పాట పాడుకుంటాడు.

ఆకాశవాణి లలితసంగీతం మనకు అందించిన ఎన్నో ఆణిముత్యాలలాంటి దేశభక్తిగీతాల శైలిలో తాతినేని చలపతిరావు ఈ చక్కని కొసరాజు గేయాన్ని స్వరపరచి అంతే మధురంగా ఘంటసాలతో పాడించారు. కృష్ణను గురజాడ వేషంలో చూడటం కూడా బాగుంటుంది.

దేశసౌభాగ్యానికి కేవలం దేశభక్తి మాత్రమే చాలదు. సరుకుల రవాణా, నదుల అనుసంధానం, పౌరులమధ్య ఇచ్చి పుచ్చుకోడాలు, తూర్పుపడమర సీమలకు ఉత్తర దక్షిణాలకూ వారధులు ఇవన్నీ అవసరం అని కలలో కూడా ఆచరణాత్మకంగా వ్యవహరించడంలో ఉంది కొసరాజు గొప్పతనం. ఆయనకు నెల్లూరు బియ్యం అంటే ప్రత్యేకమైన ప్రేమ. నెల్లూరు వెళితేనూ నీటుకాడా సన్నబియ్యం తెస్తావా నేటుకాడా అని తోడికోడళ్లులో వ్రాయటం జ్ఞాపకం చేసుకోవచ్చు.

## 3

**1968** సంక్రాంతి కానుకగా వచ్చిన అసాధ్యుడు తర్వాత రోజుల్లో ప్రతి సంక్రాంతికీ అభిమానులు సంబరంగా ఎదురుచూసే కృష్ణ సినిమాల పరంపరకు నాంది పలికింది. వి. రామచంద్రరావుకు దర్శకుడిగా తొలి అవకాశం, మలి విడుదల అని పైన చెప్పుకున్నాం. మరపురానికథ సినిమాకు పూర్తిగా భిన్నమైన క్రైమ్, సస్పెన్స్ సినిమా ఇది.




అసాధ్యుడు సినిమాలోనే కృష్ణ మొదటిసారి ఒక 15 నిమిషాల సంగీత రూపకంలో అల్లూరి సీతారామరాజుగా కనిపిస్తారు. ఆ ప్రభావంతోనే కృష్ణ అల్లూరి సీతారామరాజు కథను ఒక పూర్తి చలనచిత్రంగా తీయాలని సంకల్పించి, అది మరో అయిదేళ్లకు కార్యరూపం దాల్చినప్పుడు, దర్శకత్వ బాధ్యతను వి. రామచంద్రరావుకే అప్పగించారు.

ఒళ్లు గగుర్పొడిచే విధంగా మహాకవి శ్రీశ్రీ వ్రాసిన అసాధ్యుడు సినిమాలోని ఈ బాలే ఒక పుష్కరం తర్వాత దాసరి నారాయణరావు దర్శకత్వంలో వచ్చిన సర్దార్ పాపారాయుడు సినిమాలో శ్రీశ్రీయే వ్రాసిన అద్భుతమైన అల్లూరి సీతారామరాజు బుర్రకథకు కూడా ప్రేరణ అయివుంటుందని నా భావన. సర్దార్ పాపారాయుడు సినిమాలోని బుర్రకథలో ఎన్టీఆర్ అల్లూరి సీతారామరాజు వేషంలో తొలిసారి తెరమీద కనబడటం, అదే గెటప్ ఆయన చివరి సినిమా మేజర్ చంద్రకాంత్‌లో కూడా వాడటం ఇదంతా చరిత్ర.

అసాధ్యుడు సినిమాలో కొసరాజు వ్రాసినది ఒకే సుదీర్ఘమైన పాట. కొసరాజు పేరు చెప్పగానే గుర్తుకొచ్చేపాటలలో ముందు వరసలో ఉండే 'చవటాయల' పాట. ఈ పాటలోని స్వారస్యం బోధపడాలంటే మొత్తంగానే చూడాలి.

సచిత్ర విచిత్ర నేత్రానంద నాటక యాత్రా స్పెషల్ వారు సమర్పించు 'రోడ్ సైడ్ రోమియోస్' ఊళ్లో రాయల్ థియేటర్‌లో జరుగుతూ ఉంటుంది. కథవశాత్తూ హీరో అక్కడికి వచ్చి కూర్చోవలసి వస్తుంది.

ఇద్దరు రోమియోలు (చలం, అలనాటి హాస్యనటుడు బాలకృష్ణ) ఒక వన్నెలాడి (వాణిశ్రీ) వెంటపడటం, ఆమె ముందు కోప్పడటం, తరవాత ఒక నవ్వు వారివైపు విసరడం, వాళ్లిద్దరూ 'నిన్ను చూసి నవ్విందా, నన్ను చూసి నవ్విందా' అని తేల్చుకోలేకపోవటం, ఆమెనే అడిగితే 'కొంటే, చవట, నాప ఎవ్వడో అతని చూసి నవ్వినాను' అని చెప్పడం, వెంటనే వాళ్లిద్దరూ నేనంటే నేను పెద్ద చవటనని వాదులాటకు దిగటం ఇదీ ఇతివృత్తం. నాప అంటే పనికిమాలినవాడని అర్థం. ఇతివృత్తం ఎంత వినోదంగా ఉందో, అంత వినోదంగానూ చిత్రీకరణ, నటన, గానం (మాధవపెద్ది, పిఠాపురం, జానకి) ఉంటాయి.



నిన్ను చూసి నవ్విందా నన్ను చూసి నవ్విందా
బందరు లడ్డూ, ఎక్స్ వై జడ్డూ బాగుందోయ్ బాగుంది

నన్నే చూసి నవ్వింది నాపై కన్ను వేసింది
బంగినపల్లి మామిడిపండు బాగుందోయ్ బాగుంది

తథా - కతథా

అయితే నే వెళ్లొస్తా
ఎక్కడికంటా?
ఆ పిల్లని అడిగేస్తా
ఏమనంటా?
ప్రేమించీ చూడమంటా - పెళ్లాడి చూడమంటా
ఔనన్న కాదన్నా - దాని బాబొచ్చి పొమ్మన్నాగాని
వదలక నే పడి వుంటా ॥నన్నే॥

శతధా - కతధా - అయితే మనం వెళ్లొద్దాం
ఎక్కడికంటా?
ఆ పిల్లను అడిగేద్దాం
ఏమనంటా?
నిన్ను చూసి నవ్విందో నన్ను చూసి నవ్విందో
తేల్చేద్దాం పదపద ॥శతధా॥

అమ్మా! చెప్పవే ముద్దుగుమ్మా
నీవు విసరిన నవ్వు పువ్వులు
ఎవరి గుండెల దూరెననూ
నీకు నచ్చిన నీవు మెచ్చిన
మందభాగ్యుడు ఎవ్వరమ్మా

ఛీ ఛీ! అమ్మా ఏమిట్రా వాజమ్మా!
హలో మై డార్లింగ్ ప్లీజ్
వీధిలో పోవు అమ్మాయి వెంటనంటి
ఈలలను వేసి చాలగగ్గోలు చేసి
ఇంటికేతెంచి ఇకిలించు, కొంచె, చవట,
నాప ఎవ్వడో అతనిచూసి నవ్వినాను

చవటా!
వట్టి చవటా!
శుద్ధ చవటా!
పరమ చవట!

చవటాయను నేనూ
వట్టి చవటాయను నేనూ
నీకంటె పెద్ద చవటాయను నేనూ
వట్టి చవటాయను నేను

కావాలంటే క్వాలిఫికేషను
చెబుతా వింటేనూ ॥చవటా॥

మున్సిపాలిటీ మెంబరునై
మూడేళ్లదాక గడిపాను
ఏడాదికొక్క పార్టీ చొప్పున
మూడు పార్టీలు మార్చాను ॥చవటా॥

ఎలక్షన్లలో లక్షఖర్చుతో
ఎంఎల్ఏనైపోయాను
పర్మిట్లూ లైసెన్సులు పట్టీ
పదిలక్షలు వెనకేశాను ॥చవటా॥

అనాధ పిల్లల హాస్టళ్లంటూ
గ్రాంటులు బాగా కొట్టాను
పస్తులు పెట్టీ పైసా మిగిల్చి
మేడలు మిద్దెలు కట్టాను ॥చవటా॥

ఏడుకొండల వెంకన్న గుడికి
ఏటేటా పొయ్యొస్తాను
వచ్చినదాంట్లో చెరి సగమాయనకి
ముడుపులు చెల్లించొస్తాను ॥చవటా॥

టిక్కెట్టు లేక రైల్లో ఎక్కీ
తీవిగ ట్రావెల్ చేశాను
ప్రక్క స్టేషను వచ్చేదాకా
కక్కసులో దాక్కున్నాను ॥చవటా॥

బడా బడా కాంట్రాక్టులు చేసి
ప్రాజెక్టులు కట్టించాను
వరద దెబ్బతో కొట్టుకుపోతే
మళ్లీ టెండరు పెట్టాను ॥చవటా॥

ఒక అమ్మాయి కోసం పోట్లాడుకున్నప్పుడు ఇంద్రుణ్ణని, చందుణ్ణని గొప్పలు చెప్పుకోవటం, రెండో వాడిని కించపరచటం చూస్తాంగానీ, ఇలా చవట దనంలో ఆధిక్యం కోసం పోట్లాడుకోవటం కొసరాజు హాస్య చతురతలో పరాకాష్ఠ. పైగా ఈ సాకుతో సంఘంలో పెద్దమనుషులుగా చెలామణీ అవుతూ అవినీతికి పాల్పడేవారిని అసలు చవటలుగా తేల్చడం ఆయన గడుసుదనం. తాతినేని చలపతిరావు సంగీతం సాహిత్యానికి పోటీగా పాశ్చాత్య, జానపద, సంప్రదాయ శైలుల మేళవింపుతో మంచి వినోదాన్ని సాధిస్తుంది. ఇంతకుముందు మనం చూసిన లక్షాధికారి సినిమా లోని ఒహో అందమైన చిన్నదాన పాటలో కూడా చలపతిరావు ఇలాంటి ప్రయోగమే చేశారు.

అప్పటినుండీ ఇప్పటివరకూ ఈ చవటాయల పాట నిత్యనూతనంగానే ఉంది. ఇటువంటి మనుషులు ఉన్నంతవరకు సార్వకాలీనంగానే ఉంటుంది. ఎర్ర మల్లెలు సినిమాలో ఒక బాలేలో ఈ పాటను అనుక రించడం చూడొచ్చు. రాజకీయాలలో ఇప్పటికీ ఒక అస్త్రంగా ఈ పాటను ఎదుటివారి మీద ప్రయో గించటం చూస్తూనే ఉంటాం.


తన మొదటి సినిమాలలోనే కథకు పెద్దగా అవసరం లేకపోయినా శ్రీశ్రీ, కొసరాజులతో భిన్న ధృవాలవంటి రెండు గొప్ప సంగీతరూపకాలు వ్రాయించుకొని మనసుకు హత్తుకునేలాగా తెర కెక్కించడంలో వి. రామచంద్రరావు అభిరుచి, ప్రతిభ ద్యోతకమవుతాయి.

**4**

సుజాతా ఫిలింస్ వారి నేనంటే నేనే 1968లోనే విడుదలై క్రైమ్, సస్పెన్స్, మాస్ సినిమాల కథానాయకు డిగా కృష్ణ స్థానాన్ని మరింత పదిలం చేసింది.

ఈ సినిమాకు ముందు వచ్చిన తేనెమనసులు, అవేకళ్లు, *గూఢచారి 116* మొదలైన సినిమాలలో ప్రధానంగా ఘంటసాల, పైన చూసిన అసాధ్యుడు సినిమాలో పీబీశ్రీనివాస్ కృష్ణకు నేపథ్యగానం చేశారు.

అపుడప్పుడే గళం సవరిస్తున్న యస్పీ బాల




ఓ చిన్నదాన నన్ను విడిచిపోతావటే
పక్కనున్న వాడిమీద నీకు దయరాదటే
ఒక్కసారి యిటు చూడు మనసు విప్పి మాటాడు
నిజం చెప్పవలెనంటే నీకు నాకు సరిజోడు

గుంతలకిడి గుమ్మ గుంతలకిడి గుమ్మ

నే చూడని జాణలేదు భూలోకంలో- పిల్లా
నను మెచ్చని రాణిలేదు పైలోకంలో
కంటికి నచ్చావే చెంతకు వచ్చానే
నిలవకుండ పరుగులుతీస్తే నీవె చింతపడతావే ॥గుంతల॥

బెదిరి బెదిరి లేడిలాగ గంతులెయ్యకే
చేయిబట్టి అడిగినపుడు బిగువు చెయ్యకే
రంగుచీర లిస్తానే రవల కమ్మలేస్తానే
దాగుడుమూతలు వదలి కౌగిలి ఇమ్మంటానే ॥గుంతల॥

నీ నడుము బట్టి హంసలాగ నాట్యం చేస్తా
నీ కౌగిటిలో గుంగుమ్ముగ రాగం తీస్తా
కారులో యెక్కిస్తా జోర్జోరుగ నడిపేస్తా
చెంప చెంప రాసుకుంటూ జలసాగా గడిపేస్తా
పిపీ... పిపీ... ॥గుంతల॥



సుబ్రహ్మణ్యం లేత కంఠం కృష్ణ నన్నపాటి గొంతుకు అతికినట్టుగా సరిపోతుందని అందరికీ తెలిసింది ఈ సినిమాకుగాను కొసరాజు వ్రాసిన అత్యంత ప్రజాదరణ పొందిన 'గుంతలకిడి గుమ్మ' పాటతో. (నేనంటే నేనే తరవాత వెంటనే వచ్చిన ఉండమ్మా బొట్టు పెడతా వీరి భాగస్వామ్యానికి మరింత బలం చేకూర్చింది.)

సినిమా పరిభాషలో టీజింగ్ (ఆటపట్టించే) పాటలు ఒక బాక్సాఫీస్ సూత్రం. ఇటువంటి సరదా పాటలు కొసరాజుకు కొత్తకావు. లకిడి అంటే గుమ్మడి మొక్క. గుమ్మ అంటే గుమ్మడికాయ. చెమ్మ ఎక్కువగా ఉండే బురద గుంటల అంచులో పెరిగే గుమ్మడితీగ కాయను గుంతలకిడిగుమ్మ అని పిలుస్తారని క్వోరాలో ఒకరు వ్రాశారు.

తన గురువు, మార్గదర్శి యస్పీ కోదండపాణి ఇచ్చిన హుషారైన వరసను తనదిగా చేసుకుని ఊపుగా, ఉత్సాహంగా పాడిన బాలు సినీజీవితంలో ఇదొక మైలురాయి. ఆరోజుల్లో బాలు సినీసంగీత కచేరీలు చేస్తుంటే ఈ పాటకు చాలాసార్లు వన్స్ మోర్‌లు వచ్చేవట.

నేనంటే నేనే సినిమా కోసం కొసరాజు 'అంబవో శక్తివో అంకాళదేవివో' అనే భూతవైద్యం పాట కూడా వ్రాశారు. సాహిత్యపరంగా ఇది ఇంకా మంచి పాట.

కథానాయిక (కాంచన) తనకు ఇష్టం లేని పెళ్లి తలపెట్టారని దెయ్యం పట్టినట్టు నటిస్తుంది. ఆ దెయ్యాన్ని వదిలించడానికి మారువేషంలో నాగభూషణం వచ్చి భూతవైద్యం చేసే సన్నివేశం. రామారావుగారి సినిమాల్లో ఇటువంటి మారువేషాలు ఆయనే ధరించేవారని క్రితంసారి చూశాం. ఇక్కడ కృష్ణ గాకుండా మరింత అనుభవం, పరిణితిగల నాగభూషణం ఈ వేషం వేయడం విశేషం. అన్నట్టు ఈ సినిమాలో నాగభూషణం ద్విపాత్రాభినయం ఒక హైలైట్.

దీర్ఘమైన పాటలో ఎక్కడికక్కడ కొత్తకొత్త విషయాలు ప్రస్తావిస్తూ ఆసక్తిగా చదివినా ఆకట్టుకునే శైలిలో వ్రాశారు కొసరాజు. ఆయన వ్రాసిన ఈ తరహా



అంబవోశక్తివో అంకాళదేవివో
మా వూర వెలిసినా జడల మారెమ్మవో
అల్లూరిలో వున్న పోలేరమ్మా
అనకాపల్లిన వున్న నూకాలమ్మా
కలకత్తా మహంకాళి వచ్చిందమ్మా
గండ్రగొడ్డలబట్టి నిలిచిందమ్మా
కొట్టేరి కూతురికి కల్యాణమా
పళ్లకోతి పోతురాజు పెల్లికొడుకువా
పట్టలమ్మ పుట్టలమ్మ తోడబుడితివా
వక్కలాకులందుకోను వచ్చి యుంటివా
గంటలమ్మ మెడకు తాళిగట్టవస్తివా
అబ్బబ్బ నీ సోకు చూప వస్తివా

తప్పెట్లు తాళాలు దింధిమ్మి మ్రోగంగ
ఉగ్రంగ తాండవం చెయ్యాలమ్మా
సాంబ్రాణి గుగ్గిలం రూపాలు వేయంగ
శివమెక్కి నాట్యాలు చెయ్యాలమ్మా
వేపమండల్ని మెడవెయ్యనా
గావుగొర్రెల్ని బలి యివ్వనా
దేవి ఆవేశం తగ్గించవా, తల్లి నీ శివం చాలించవా
దిక్కులేని కన్నెలను కాపాడే అమ్మవే కాళీయమ్మా
ఇనుము కరుగ నిప్పుంది, మురికి కడుగ నీరుంది
మనసు కరుగు మార్గమేదో చెప్పాలమ్మా
అంబా నీవే అలిగిననూ కుంభిని కుప్పగ కూలుగదే
కాళీ నీవే ఉరిమిననూ

ఫెళఫెళ పిడుగులు రాలుగదే
జిగి జిగి చింతన చిందులు దొక్కు
భగ భగ భగ్గున మంటలు గక్కు
ఇష్టంగాని యెదిరి మూకలను
వీపులు చిట్లగ గొట్టు ధింతనక్క... ధింతనక్క
ధింతనక్క... ధింతనక్క
దిగు... దిగనూ దిగతావా లేదా? దిగుతాను...


అమ్మోరి పాటలలో ఇక్కడ భూతవైద్యం, మొదటి చరణంలో పూనిన దేవత వీరంగం, రెండో చరణంలో అంతకంటే రెండాకులు భూతమాంత్రికుడు పఠించడం, ఇవన్నీ ప్రత్యేకాంశాలు. కొట్టేరి కూతురు అన్న మాట కొట్టరి (కోశాధికారి) నుంచి తీసుకుని ఉండవచ్చు. పట్టలమ్మ (పాటల అంటే పార్వతీదేవి), పుట్టలమ్మ, గంటలమ్మ అందరూ గ్రామదేవతలు. పోతురాజు వీరందరికన్నా చిన్నవాడు, తమ్ముడు లేదా మరిది వరసవాడు అయిన మగదేవత. పోతురాజు అంటే పనికిమాలినవాడన్న అర్థం కూడా ఉంది. (ఇక్కడ పళ్లకోతి పోతురాజు అనిపించుకున్న నటుడు మంచి అందగాడైన కృష్ణంరాజు అన్నది మరో తమాషా.) ఇవన్నీ కలిసిన సాహిత్యం ఇంత జాతీయతతో వ్రాసిన రచయితలు వేరొకరు లేరు.

## 5

సుందర్‌లాల్ నహతాగారి మరో సినిమా శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి కర్పూరహారతి (1969) సినిమా కోసం కొసరాజు చక్కని అన్నాచెల్లెళ్ల పాట వ్రాశారు.

అందమైన మాటలకు టీవీరాజు చేసిన మాధుర్య ప్రధానమైన వరసతో వినసొంపైన పాట ఇది. కొసరాజు వ్రాసిన పాటల్లో ఈ రకమైన సెంటిమెంట్ పాటలు అరుదు. మరోసారి వి. రామచంద్రరావు రొటీన్‌కు భిన్నంగా ఆయనతో వ్రాయించుకోవడం చూడవచ్చు.

డీబిఎన్ వారి అబ్బాయిగారు అమ్మాయిగారు (1972) సినిమాలో 'నామీద దయరాదా' అని ఒక జూద శిఖామణి ఆటిన్ రాణి, జోకరు మొదలైన పేకాట దేవత






*బుల్లి బుల్లి రాణెమ్మ బుజ్జి నా చెల్లమ్మ*
*బంగరుబొమ్మా - రావే మాయమ్మ॥*

*నీ చిరునవ్వుల్లో వెన్నెలలూరేను*
*తీయని మాటల్లో తేనెలు జారేను*
*నీవున్న మాయిల్లు కలకలలాడేను*
*మా లక్ష్మి ఏ ప్రొద్దు కిలకిలలాడేను రాణెమ్మా ॥బులి॥*

*పుట్టిన యింటికీ కీర్తిని దెచ్చేవు*
*మెట్టిన చోటున మెప్పు గడించేవు*
*ముద్దుల మూటవై పువ్వులబాటవై*
*చక్కగ మగని మనసు మురిపించేవు రాణెమ్మా...*
*బలెబలె అన్నయ్యా బంగారు అన్నయ్యా*
*ఓ వదినమ్మా అమ్మా మాయమ్మా*


*తల్లిగ లాలించి తండ్రిగ పాలించి*
*కొరతే లేకుండా దిగులే రాకుండా*
*కన్నులలో నుంచి నను పెంచారులే*
*నిజముగ మీ ఋణము తీర్చలేనులే అన్నయ్యా ॥బుల్లి॥*

లను వేడుకునే తమాషా కొసరాజు హాస్యగీతం ఉంది.

ఇందులోనే 'అలాటిలాంటి ఆడదాన్నికాను అబ్బాయో' అనే పాటలో 'రాజు లేనప్పుడు సారంగో నువ్వు రారాదా పోరాదా సారంగో' అన్న జానపద పల్లవి వాడుకున్నారు కొసరాజు. జానపద సంప్రదాయంలో చిత్రాంగి సారంగధరుణ్ణి ఉద్దేశించి పాడినట్టు చెప్పే ఈ కవ్వింపు పాట బాణీ తర్వాత రంగూన్ రౌడీ తదితర సినిమాల్లో కూడా వినబడుతుంది. ఇటీవల బాగా ప్రచారంలోకి వచ్చిన సారంగ దరియా పాటకు ఈ పల్లవికి సంబంధం ఉండవచ్చనే ఒక ఊహాగానం కూడా కొన్ని నెలల క్రితం వినిపించింది.

## 6

1972లోనే శోభన్‌బాబు హీరోగా వి. రామచంద్ర రావు తీసిన అమ్మమాటలో కొసరాజు వ్రాసిన బూట్ పాలిష్ పాట కూడా పేర్కొనదగ్గది. ఈ పాటలో కొన్ని లైన్లు, వాటిలోని సెటైర్ చూడండి.





*పాలిష్... బూట్ పాలిష్*
*ముసలి బూట్లకూ... దామ్మదా*
*ముడత బూట్లకూ... సరిసరిగా*
*ముసలి బూట్లకూ ముడత బూట్లకూ*
*యవ్వనమిచ్చే మ్యాజిక్ పాలిష్ ॥పాలిష్॥*

*చీకిరి కళ్లకు షోకు కోసమై*
*వేస్తారు కాటుక పాలిష్*
*ఎండు పెదవులకు ఎర్రఎర్రగా*
*పూస్తారు లిప్‌స్టిక్ పాలిష్*
*మింగ మెతుకు లేకున్నాగాని*
*మీసాలకూ సంపంగి పాలిష్*
*పైన పటారం లోన లుటారం*
*ప్రపంచమంతా పాలిష్‌మయమూ*
*బాబూ! ఇది పాలిష్ యుగమూ ॥పాలిష్॥*

అదే సంవత్సరం ఒక చిన్న పిల్లవాడు కథా నాయకుడిగా, అతని కష్టాలకు ఆబాలగోపాలంతో కన్నీరు పెట్టించి, ఘన విజయం సాధించిన పాపం పసివాడు (1972) సినిమాకు కొసరాజు వ్రాసిన 'మంచి యన్నదే కానరాదు ఈ మనుషులలోనా' మంచి పాట.

పైన చూసిన పాటలతో పోల్చి ఇక్కడ బాలూ కంఠానికి ఉన్న పరిణితి గమనిస్తే ఆ నాలుగేళ్లలో ఆయన ఎదుగుదల, ఆయన మున్ముందు అధిరో




హించబోయే శిఖరాలు అప్పటికే గోచరమవుతాయి. సత్యం సంగీతంలోని కొత్తదనం, మాధుర్యం కూడా బాగుంటాయి.


*మంచి యన్నదే కానరాదు*
*యీ మనుషులలోనా... హత్తేరి*
*నీతి యన్నదే లేనేలేదు మనసులలోనా... హత్తేరి*
*చేసిన మేలూ గంగలో కలిపీ*
*గొంతులు కోస్తారోయ్ ॥మంచి॥*

*ఆపదవస్తే బావురంటరూ*
*అయ్యోబాబని కాళ్లబడతరు*
*ఏరుదాటి ఒడ్డుకు చేరిందే*
*తెప్ప కాల్చి పోతారయ్యో*
*కుక్కకు ఉన్న విశ్వాసం*
*యీ నరుడికి లేదయ్యో ॥మంచి॥*

*మావాడంటే ప్రాణం యిస్తాం*
*నమ్మామంటే మా తలదీస్తాం*
*చెప్పిన మాటా చెల్లిస్తాం*
*కోయరాజులం అనిపిస్తాం*
*దొంగచాటుగా ద్రోహం చేస్తే*
*అమ్మకు బలి ఇస్తాం ॥మంచి॥*



అదే 1972లో వి. రామచంద్రరావు నటుడు, నిర్మాత చలం సమర్పణలో చలమే హీరోగా సోమరిపోతు అన్న సినిమా తీశారు. ఇటువంటి సినిమాలు ఆ రోజుల్లో కాబట్టి వచ్చాయి.




ఇక్కడ కథానాయకుడు ఆస్తిపరుడు. కానీ పరమ బద్ధకస్తుడు. నిద్రలో కుంభకర్ణుడు. నిరాఘాటంగా నిద్రపోతున్న అతనికి కొసరాజు మాత్రమే వ్రాయగల మేలుకొలుపు పాట 'బుర్రముక్కుబ్బయ్య, బోడి సుబ్బయ్య.'

పైన చూసిన చవటాయల పాటతో పోలిస్తే ఈ సోమరిపోతు పాట పెద్దగా ప్రచారంలోకి రాలేదు కానీ వెరైటీ పాటగా చూడదగ్గది. కుంభకర్ణుణ్ణి నిద్రలేపడానికి రాక్షసులు వాడిన పద్ధతులలాంటివి ఇక్కడకూడా కనిపిస్తాయి.

ఈ సినిమా కోసం అమ్మ పిల్లా అన్న ఒక మామూలు పాట కూడా కొసరాజు వ్రాశారు.

*బుర్రముక్కుబ్బయ్య, బోడి సుబ్బయ్య*
*అడ్డగాళ్లప్పయ్య, నడ్డి నాగయ్య*
*గుదిబండ కాశయ్య, గుండు రోశయ్య*
*మీసాల మీనయ్య, దమ్ము బానయ్య*
*రండయ్య ఊరికే రట్టు వచ్చింది-*
*మన కథానాయకుడు మత్తులో గూలి*
*ముసిరిన నిద్రలో మునిగి వున్నాడు*
*లేపండి, లేపండి, లేపండి...*

*మేలుకొనుమో నిదరమోతా*
*మేలుకొనుమో సోమరిపోతా మేలుకో*
*రోజులెన్నో గడచిపోయెను*
*కదలవాయెను మెదలవాయెను*
*లోకమే నిను చూచుటకు పడిగాపులే బడి వేచి వున్నవి*
*మేలుకో... మేలుకో...*

*లే... లే... లే... లేలేలేలే*
*లేలే మామయ్య ఏందయ్యా ఈ నిద్ర... లేలే మామయ్య*
*కుంభకర్ణుడిలాగ గుర్రుబెడుతున్నావ లేలే*
*లేలే మామయ్య... ఏందయ్య ఈ నిద్ర*
*చిలకలవారీ చిన్నదీ నీ కొంపకు వచ్చి వున్నదీ*
*నిను పలకరింప కాచి వున్నది*
*మేలుకొలుపు పాడుతూ వున్నది- ఓ చిలకల...*

*ఆగగగగగ... ఆదదదదద అళ్ళరభా... దళ్ళరభా...*

*శరభ శరభో... దళ్ళరభ శరభా...*
*చేదుకో కోటయ్య చేదుకోవయ్య*
*ఆ వీరభద్రుడు దళ్ళరభ శరభా*
*అవతారమై వచ్చి దళ్ళరభ శరభా-*
*వీరదాడులతోటి విదిలిస్తు వున్నాడు*
*తప్పెట్లు తాళాలు మోగిస్తు వున్నా*
*బాజాభజంత్రీలు వాయిస్తూ వున్నారు*
*దదదదదద... అగగగగగగ... లేలేలే*
*లేలే మామయ్య - ఏందయ్య ఈ నిద్ర*

*తకధిమి తకధిమి... తళాంగు తధిగిణ*
*తకధిమి తకధిమి... తళాంగు తధిగిణ*

*చెవులో దూది పెట్టుకొందువా?*
*శింబోతులా పలకకుందువా?*
*మందుదాగి మైమరచి వుంటివా?*
*మైకంలోబడి మాట్లాడవా-*
*వదిలిస్తామయ్యో... దయ్యం వదిలిస్తామయ్యో*
*పట్టిన దయ్యం వదలకపోతే, వేపమండలతో*
*చెండుతామయ్యా-*

*లే లే లే లే...*
*జగ్గనిక్క... జగ్గనిక్క...*
*జగ్గనిక్క... జగ్గనిక్క...*




జంబైలే జోరు జంబరు హైలేసా హైలేసా
ఎయ్ ఎయ్ ఎయ్‌రా పుంజా
అడుగు ముందుకు ఎయ్‌రా పుంజా ॥జంబై॥

జారు జారు సిగదానా చారడేసి కళ్లదానా
జారు సిగా వాలిపోయే జాజిపూలు రాలిపోయే ॥జంబై॥

పట్టర పట్టు హైలేసా
ఒదిలితె ఒట్టు హైలేసా

లాగి లాగి రొప్పొచ్చే కంట్రాక్టరు చిప్పిచ్చే
అప్పులోడి పీడ ఎచ్చె చెప్పరానని తిప్పలొచ్చే ॥జంబై॥

ఆరణాల కూలి అని ఆరుకాసులిచ్చారు
ముఠాదారు నాయాళ్లు కొంప కెసరు పెట్టారు
అయ్యో ఆడవోళ్ల యెంటబడి సిగ్గు దీశారు
అయ్యో మొగవోళ్ల ఎముకలన్నీ నుగ్గుజేశారు
ఏ దేవుడైన దిగివచ్చి ఆదుకోడా
ఈ దిక్కులేని వాళ్ల ఎతలు తీర్చిపోడా
హైలేసా హైలేసా

## 7

మళ్లీ కృష్ణ సినిమాల దగ్గరకొస్తే ఆయనకు చిర యశస్సు సంపాదించి పెట్టిన అల్లూరి సీతారామరాజు వి. రామచంద్రరావు పనిచేసిన ఆఖరి సినిమా అని ముందు చెప్పుకున్నాం. ఈ సినిమా కోసం కొసరాజు రెండు పాటలు వ్రాశారు.

సీతారామరాజు, అతని అనుచరులు దేవిని పూజించే పాట 'కొండదేవతా నిన్ను కొలిచేమమ్మా' మంచి పాట. ఇది కాకుండా మన్యం గిరిజనుల పట్ల బ్రిటిష్ ప్రభుత్వోద్యోగుల అమానుష వైఖరి ని చిత్రించే జంబైలే జోరు జంబరు పాట చూద్దాం.

'జంబైలే జోరు లంగరు... ఔరౌరా... మున్నోళ్ల భాయి లంగరు' అన్న ఉత్తరాంధ్ర జానపద గేయం బరువును లాగే కూలీలు పాడుకుంటారు. సినిమాలో రోడ్ రోలర్ లాగే మన్యం ప్రజల కోసం ఈ పల్లవి వాడుకోవటం ప్రశంసనీయం.

మొదట్లో ఉత్సాహంగా పనికి వచ్చిన మన్నెం ప్రజలు అధికారుల అఘాయిత్యాలకు బలైపోయే పరిస్థితిని 'జారుజారు సిగదానా, చారడేసి కళ్లదానా, జారు సిగా వాలిపోయే జాజిపూలు రాలిపోయే' అన్న మాటల్లో శక్తివంతంగా కవిత్వవంతంగా అక్షరబద్ధం



చేశారు కొసరాజు. తను పడుతున్న కష్టాన్ని పట్టించు కోకుండా ప్రేయసి గురించి ఆవేదన పడే అభాగ్యుడి మాటగా చెప్పడం ఇక్కడ గొప్ప శిల్పం.

స్వయంగా కవితలల్లిన అనుభవం వల్లనో, రోజులు మారాయి సినిమాకు కొసరాజు వ్రాసిన అజరామర సాహిత్యం దగ్గరగా చూసిన అనుభవం వల్లనో, ఆయనతో చాలా మంచి పాటలు వ్రాయించు కున్న అభిరుచిగల దర్శకుడు వి. రామచంద్రరావు, చిన్నవయసులో కాలం చెయ్యడం విషాదం.

వచ్చేసారి మరికొన్ని కొసరాజు పాటలతో మళ్లీ కలుద్దాం.

(సశేషం)

సినీ సమీక్ష

# కొండ పొలం



*తారాగణం:* పంజా వైష్ణవ్‌తేజ్, రకుల్‌ప్రీత్ సింగ్, కోటా శ్రీనివాసరావు, సాయిచంద్, హేమ, అన్నపూర్ణమ్మ తదితరులు
*సంగీతం:* ఎం.ఎం. కీరవాణి
*సినిమాటోగ్రాఫర్:* జ్ఞానశేఖర్ వీఎస్
*నిర్మాతలు:* సాయిబాబు జాగర్లమూడి, రాజీవ్ రెడ్డి
*కథ:* సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి
*దర్శకత్వం:* క్రిష్ జాగర్లమూడి
*విడుదల తేదీ:* 8 అక్టోబర్ 2020

శ్రీ అట్లూరి & జలపతి

సూపర్ హిట్ నవలలు కథలుగా మారడం టాలీవుడ్‌లో కొత్తకాదు. ఏఎన్నార్ కాలం నుంచి అనాదిగా వస్తున్న సంప్రదాయమే. ఇప్పుడు అదే సంప్రదాయాన్ని క్రిష్ కూడా కొనసాగించాడు. తానా అవార్డ్ పొందిన కొండపొలం నవలను వెండితెరపైకి తీసుకొచ్చాడు ఈ దర్శకుడు. ఈ ప్రయత్నంలో పూర్తిగా సక్సెస్ అయ్యాడు.

ఆడియన్స్ టేస్ట్ మారింది. కొత్తగా ఏం చెబుతున్నామనేది ముఖ్యం. క్రిష్‌కు ఈ విషయం బాగా తెలుసు. అందుకే ఈసారి *కొండపొలం* అనే నవలను ఎంచుకున్నాడు. చిన్నచిన్న మార్పుచేర్పులు చేసినప్పటికీ... ఉన్నదున్నట్టు సినిమాగా తీసే ప్రయత్నం చేశాడు. అయితే ఈ క్రమంలో నెరేషన్‌పై పట్టు కోల్పోయాడు. సినిమా ఆద్యంతం బాగుంది కానీ, స్లోగా నడుస్తున్నట్టు అనిపిస్తుంది.

కొండపొలం కాన్సెప్ట్ చాలామందికి కొత్త. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండేవాళ్లకు, మరీ ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు మాత్రమే తెలిసిన పద్ధతి ఇది. దీన్ని తెలుగు ప్రజలందరికీ అర్థమయ్యేలా చెప్పడంతో పాటు.. ఓ గొర్రెలకాపరి అడవి నుంచి ఏం నేర్చు కున్నాడు, తనను తాను ఎలా మార్చుకున్నాడు అనే అంశాల్ని క్రిష్ ఇందులో చాలా చక్కగా చూపించాడు. ఈ తరం యువకులు తప్పకుండా చూడాల్సిన సినిమా ఇది. సినిమాలో హీరో పాత్ర ద్వారా చాలా స్ఫూర్తి పొందొచ్చు.



ఇక కథ విషయానికొస్తే.. రవీంద్ర యాదవ్ (వైష్ణవ్‌తేజ్) బిటెక్ చదువుకున్నాడు. కానీ గ్రామీణ నేపథ్యం, అటవీ ప్రాంతం కావడం వల్ల కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండవు. ఇంగ్లిష్ సరిగ్గా రాదు. దీంతో బాగా ఆత్మన్యూనతా భావానికి గురవుతుంటాడు. ఏ ఇంటర్వ్యూకు వెళ్లినా ఫెయిల్ అవుతుంటాడు. ఒకటి కాదు, రెండు కాదు, నాలుగేళ్లపాటు ఉద్యోగం కోసం ప్రయత్నించి విఫలమౌతాడు. దీంతో తాత (కోట శ్రీనివాసరావు) సలహా మేరకు కులవృత్తి అయిన గొర్రెల పెంపకంలోకి వచ్చేస్తాడు. తండ్రితో కలిసి కొండపొలం చేయడానికి రెడీ అవుతాడు.

కరువు/వేసవి టైమ్‌లో గొర్రెలకు గ్రాసం కొరత ఏర్పడుతుంది. ఆ టైమ్‌లో మందను కొండపైకి తీసుకెళ్తారు. దాదాపు నెలరోజులకు పైగా కొండపైనే ఉండి, మళ్లీ వర్షాలు పడిన తర్వాత కిందకొస్తారు. దీన్నే

కొండపొలం అంటారు. ఇలా కొండపొలం చేయడం కోసం రవీంద్ర అడవికి వెళ్తాడు. అప్పుడే ఎన్నో జీవిత పాఠాలు తెలుసుకుంటాడు. తనలో ఆత్మన్యూనతను పోగొట్టుకుంటాడు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటాడు. అడవి అతడికి ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది. అదే అడవిలో ఓబులమ్మ (రకుల్ ప్రీత్) రూపంలో ప్రేమను కూడా పొందుతాడు. ఒక విధంగా చెప్పాలంటే ఓ సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన మనిషిగా మళ్లీ జన్మిస్తాడు. అలా తిరిగి ఇంటర్వ్యూకు హాజరై ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికవుతాడు.

ఎంతో స్ఫూర్తిదాయకమైన కథ ఇది. ఇంతకు ముందే చెప్పుకున్నట్టు నేటి యువత తప్పకుండా చూడాల్సిన సినిమా ఇది. రవీంద్ర యాదవ్‌గా వైష్ణవ్ తేజ్ చాలా బాగా చేశాడు. అతడి లుక్, గెటప్, యాస అన్నీ రవీంద్ర పాత్రకు అతికినట్టు సరిపోయాయి. ఇక ఓబులమ్మగా రకుల్ చాలా బాగా చేసింది. ఆమె కెరీర్ లోనే బెస్ట్ పెర్ఫార్మెన్స్ అని చెప్పుకోవచ్చు. సాయిచంద్, హేమ, మహేష్, కోట శ్రీనివాసరావు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు.

టెక్నికల్‌గా కూడా సినిమా ఓ నవలాకావ్యంలా అనిపిస్తుంది. మరకతమణి కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు అందం తెచ్చిపెట్టింది. తన బీజీఎంతో కొండపొలంను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లారు. పాటలు కూడా బాగున్నాయి. ఇవన్నీ ఒకెత్తయితే... జ్ఞానశేఖర్ సినిమాటోగ్రఫీ మరో ఎత్తు. ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో అందంగా మలిచాడు జ్ఞానశేఖర్. సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి అందించిన మాటలు బాగున్నాయి. ఎడిటింగ్‌లో ఇంకాస్త ట్రిమ్ చేయొచ్చు అనిపిస్తుంది.

ఇక దర్శకుడు క్రిష్ విషయానికొస్తే... తను ఎంత క్రియేటివ్ అనే విషయాన్ని ఈ సినిమాతో మరోసారి ప్రూవ్ చేసుకున్నాడు. సినిమా అంటే తనకు ఎంత ఇష్టమో, ఓ కొత్త కథను తెరపై చూపించడానికి ఎంత తపిస్తాడో కొండపొలం చూస్తే అర్థమౌతుంది. పుస్తకం చదివిన వెంటనే, కొన్ని రోజులకే షూటింగ్ స్టార్ట్ చేశాడంటే క్రిష్‌ను ఈ నవల ఎంత కదిలించిందో అర్థం చేసుకోవచ్చు. పూర్తిగా నవలతో ప్రేమలో పడిపోయిన దర్శకుడు ఆ ప్రేమను వెండితెరపై చూపించాడు.

కొండపొలం నవలలో ఏముందో సినిమాలో కూడా అదే ఉంది. కాకపోతే దీనికి సంబంధించి అక్కడక్కడ క్రిష్ మార్పులు చేశాడు. కొన్నిచోట్ల సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నాడు. ముందుగా క్రిష్ చేసిన అతిపెద్ద మార్పు గురించి చెప్పుకుందాం. ఆ తర్వాత నవలకి-సినిమాకి మధ్య తేడాల గురించి చెప్పుకుందాం. ముందుగా అతిపెద్ద మార్పు విషయాని కొస్తే... కొండపొలం పుస్తకంలో ఓబులమ్మ ఉండదు. సినిమాలో మాత్రం ఓబులమ్మ ఉంది. క్రిష్ చేసిన పెద్ద మార్పు ఇదే. సినిమాకు కమర్షియల్ టచ్ ఇచ్చే ఉద్దేశంతో ఓబులమ్మ పాత్రను ప్రవేశపెట్టాడు క్రిష్. కథానాయకుడితో ఓబులమ్మకు లవ్ ట్రాక్ పెట్టడంతో పాటు రొమాన్స్ కూడా పండించాడు. ఇది ఎంతలా సినిమాలో సింక్ అయిందంటే, నవల చదవకుండా సినిమా చూసిన ప్రేక్షకులకు, నిజంగా ఓబులమ్మ పాత్ర నవలలో కూడా ఉందేమో అనిపిస్తుంది. అంతలా క్రిష్ మాయచేశాడు.

ఇక కథనంలో కూడా మార్పుచేర్పులున్నాయి. నవలలో కథానాయకుడు ముందే ఉద్యోగం సంపాదిస్తాడు. తర్వాత తన ఊరొచ్చి, అక్కడ విద్యార్థులకు తన కథ చెబుతాడు. కానీ సినిమాలో మాత్రం అలా ఉండదు. హీరో చివర్లో ఉద్యోగం సంపాదిస్తాడు. తన కథను ఇంటర్వ్యూ ప్యానెల్ సభ్యులకు వినిపిస్తాడు. ఇక్కడ ఓ అంశం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.





క్లీన్ షేవ్‌లో ప్రభుత్వ ఉద్యోగిలా నీటుగా ముస్తాబై ఓబులమ్మను కలుస్తాడు హీరో. ఆ సన్నివేశం మొత్తం టోటల్ సినిమాకే హైలెట్. రకుల్, వైష్ణవ్‌తేజ్ ఎక్స్‌ప్రెషన్స్‌ను మెచ్చుకోకుండా ఉండలేం. ఇది కూడా నవలలో లేదు. క్రిష్ క్రియేటివిటీనే.

ఇలా చెప్పుకుంటూ పోతే కొండపొలం నవలకి, సినిమాకు చిన్నచిన్న తేడాలున్నాయి. మరీ కథను మార్చేసేంత తేడాలైతే ఏమీలేవు. కాకపోతే మార్పు చేర్పుల్లో భాగంగా నవలలో ఉన్న కొన్ని మంచి పేజీల్ని తెరపైకి తీసుకురాలేకపోయాడు క్రిష్. ఓ పాఠకుడిగా మనల్ని అవి మనసుకు హత్తుకుంటాయి. ఓ వీక్షకుడిగా ఆ పేజీల్ని తెరపై చూడాలనుకుంటే మాత్రం నిరాశ తప్పదు. ఇంతకుముందే చెప్పుకున్నట్టు రెండున్నర గంటల సినిమాలో నవలలో ఉన్నదున్నట్టు తీయలేం. కాబట్టి కొన్ని త్యజించాల్సిందే. క్రిష్ అదే చేశాడు.

పుస్తకంలోని కొన్ని పేజీల్ని తెరపైకి తీసుకురాకుండా పక్కనపెట్టిన క్రిష్... కథనంపై మాత్రం పూర్తిగా దృష్టిపెట్టలేకపోయాడు. సినిమా అంతా బాగుందనిపిస్తుంది కానీ, నెమ్మదిగా సాగే కథనం కాస్త ఇబ్బంది పెడుతుంది. ఓ సాధారణ వ్యక్తి, గొర్రెల కాపరి తననుతాను ఎలా మలుచుకున్నాడు, అడవిలో ఎలాంటి జీవిత పాఠాలు నేర్చుకున్నాడు, తిరిగి తన ఆత్మవిశ్వాసాన్ని ఎలా పొందాడు.. లాంటి అంశాల కోసం క్రిష్ చాలా టైమ్ తీసుకున్నాడు. ఎప్పుడైతే హీరో ట్రాక్ పైకి వస్తాడో, అప్పుడిక క్రిష్‌కు కూడా స్క్రీన్ ప్లేలో పట్టు వచ్చేసింది. ఇక అక్కడ్నుంచి సినిమా క్లైమాక్స్ వరకు పరుగులు పెడుతూనే ఉంది. ఈ స్లో నెరేషన్ పై క్రిష్ కాస్త దృష్టి పెట్టి ఉంటే బాగుండేది.

దీంతోపాటు కరువు పరిస్థితులు, పచ్చదనం మధ్య తేడాను సరిగ్గా చూపించలేకపోయాడు క్రిష్. ఊరిలో కరువు వల్ల హీరో కొండపొలం వెళ్లాల్సి వచ్చిందనే పాయింట్‌ను గట్టిగా ఎస్టాబ్లిష్ చేయలేకపోయాడు. ఎటుచూసినా పచ్చదనం కనిపిస్తున్నప్పుడు హీరో గొర్రెల మందను తీసుకొని కొండపైకి వెళ్లడం దేనికి అనే సందేహం కలుగుతుంది. ఇలాంటి చిన్న చిన్న లోపాలు ఉన్నప్పటికీ... టైగర్ ఎపిసోడ్, సెకెండాఫ్‌తో అన్నింటినీ అధిగమించేశాడు క్రిష్.

ఓవరాల్‌గా... కొండపొలం సినిమా ఓ కొత్తకథను వెండితెరపై ఆవిష్కరించింది. స్లో నెరేషన్‌ను మినహాయిస్తే, ఈ సినిమాను ఓసారి కచ్చితంగా చూడొచ్చు.

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613




శ్రీ అట్లూరి & జలపతి

# కోలీవుడ్ టు బాలీవుడ్ వయా టాలీవుడ్

ప్రభాస్ నాలుగు కొత్త సినిమాలు ప్రకటించారు. అన్నీ పాన్ ఇండియా చిత్రాలే. కోట్ల పెట్టుబడి, ఏడెనిమిది భాషల్లో నిర్మాణం. రామ్‌చరణ్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ... అందరిదీ అదే బాట. మన తెలుగు హీరోలు తెలుగుతోపాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ సినిమా మార్కెట్లు కూడా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. అందుకు తగ్గ పునాది వేసుకున్న మాట కూడా వాస్తవమే.

తెలుగుహీరోలతో పోల్చితే తమిళ హీరోలు కొంత వెనుకబడి ఉన్నారు. తమిళనాడు నేపథ్యంగా సాగే కథలతో తీసే సినిమాలతో పాన్ ఇండియా లుక్ రాదు. తెలుగు హీరోల్లా మార్కెట్ పెరగా లంటే వారికి ఒకటే మార్గం ఉంది. తెలుగులో సినిమా చెయ్యడమే వారు ఎంచుకున్న వ్యూహం.



తమిళ హీరోలు తెలుగులో రాణించాలని అనుకుంటున్నారు. తెలుగు మార్కెట్‌లో నిలదొక్కుకోవా లని పెద్ద స్కెచ్ వేశారు. పాన్ ఇండియా మార్కెట్‌కి తెలుగు సినిమా నిచ్చెన. అందుకే, ఇప్పుడు పలువురు పాపులర్ తమిళ హీరోలు తెలుగు సినిమాలు చేస్తున్నారు.

**విజయ్**

ఒకప్పుడు సూపర్‌స్టార్ రజినీకాంత్‌కి దేశమంతా క్రేజ్ ఉండేది. కానీ అది గతించిన వైభవం. ఇప్పుడు తమిళనాడులో కూడా రజినీకాంత్‌కు మునుపటి వేలం వెర్రి లేదు. వయసు పైబడడం ఒక కారణం. ఆ స్థానాన్ని దళపతి విజయ్ ఆక్రమించారు. ప్రస్తుతం తమిళనాడులో సీసలైన మాస్ హీరో... విజయ్. తమిళనాడుతో పాటు కేరళలో కూడా బలమైన మార్కెట్ ఉంది అతనికి. ఇటీవలే తెలుగులో కూడా తన సినిమా లను దబ్ చేస్తూ కొంత పాపులర్ అయ్యారు.

అదిరింది, విజిల్, మాస్టర్ వంటి చిత్రాలు విజయ్‌ని ఇక్కడ నిలబెట్టాయి. అయితే, విజయ్ ఇప్పుడు మరింత ఎక్కువ మార్కెట్ పొందాలనుకుంటున్నారు. అందుకే, తెలుగు సినిమా ఒప్పుకున్నారు. దర్శకుడు వంశీ పైడిపల్లి తీసే తదుపరి చిత్రంతో విజయ్ తెలుగులోకి అడుగు పెడుతున్నారు.

తెలుగుతోపాటు తమిళం, హిందీ భాషల్లో కూడా విడుదల అవుతుంది. పక్కా పాన్ ఇండియా చిత్రంగా నిర్మించనున్నారు నిర్మాత దిల్ రాజ్.

**ధనుష్**




ధనుష్‌కి జాతీయ స్థాయిలో మార్కెట్ అవసరంలేదు. అతనికి ఇంతకు ముందే బాలీవుడ్‌లో కూడా పేరుంది. రెండు హిందీ చిత్రాల్లో నటించారు ధనుష్. హాలీవుడ్ సినిమాలో కూడా నటిస్తున్నారు. ఒకవిధంగా చెప్పాలంటే ధనుష్ ఒక గ్లోబల్ స్టార్. అయినా కూడా తెలుగులో సినిమాలు చేసేందుకు ముందుకొచ్చారు. తమిళ సినిమా ఇండస్ట్రీలో భారీగా డబ్బులు పెట్టి సినిమాలు నిర్మించే వారి సంఖ్య తగ్గింది. ముఖ్యంగా పాన్ ఇండియా మార్కెట్ తీసే దర్శకులు కూడా లేరు. శంకర్ తప్ప మిగతావారికి ఆ లుక్ లేదు.

అందుకే, ధనుష్ తెలుగులో సినిమాలు చేస్తున్నారు. మొదటి సినిమాగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటించేందుకు ఒప్పుకున్నారు. ఇటీవల లవ్ స్టోరీ సినిమాతో మంచి విజయం అందుకున్న శేఖర్ కమ్ముల తన తదుపరి చిత్రాన్ని పాన్ ఇండియా మూవీగా ప్లాన్ చేసున్నారు. ధనుష్ హీరో. లవ్ స్టోరీ నిర్మించిన నారాయణదాస్ నారంగ్, రామ్మోహన్‌రావు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ్, హిందీభాషల్లో ఏకకాలంలో రూపొంది విడుదల అవుతుంది.

శేఖర్ కమ్ముల చిత్రంతో పాటు సితార సంస్థ నిర్మించే మరో సినిమా కూడా అంగీకరించారు ధనుష్


**శివ కార్తికేయన్**



తమిళ సినిమా రంగంలో మిడిల్ రేంజ్ హీరోగా స్థిరపడ్డ నటుడు... శివ కార్తికేయన్. ఈ యువ హీరో కూడా తెలుగు సినిమా మార్కెట్‌పై కన్నేయడం విశేషం. జాతిరత్నాలు అనే సూపర్ హిట్ చిత్రాన్ని డైరెక్ట్ చేసిన అనుదీప్ తన తదుపరి చిత్రాన్ని శివ కార్తికేయన్‌తో తెలుగు-తమిళ భాషల్లో తీయనున్నారు. నారాయణదాస్ నారంగ్ ఈ సినిమాని నిర్మిస్తారు. శివ కార్తికేయన్ ఇప్పటికే డేట్స్ కూడా ఇచ్చాడు.

శివ కార్తికేయన్ ఇటీవల నటించిన తమిళ చిత్రం డాక్టర్ తెలుగులో కూడా వరుణ్ డాక్టర్ పేరుతో డబ్ అయి విడుదలైంది. తెలుగులో కూడా మంచి ఓపెనింగ్స్‌ని పొందింది.

**ఇతరులు**



దర్శకుల్లో శంకర్ కూడా మొదటిసారిగా తెలుగులోకి అడుగు పెడుతున్నారు. ఇప్పటి వరకు తన ప్రతి తమిళ చిత్రాన్ని తెలుగులో డబ్ చేసిన శంకర్ తొలిసారిగా తెలుగులో సినిమాని తీసి హిందీ, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో డబ్ చేయనున్నారు. రామ్‌చరణ్ హీరోగా ఇటీవలే శంకర్ తన తొలి తెలుగు చిత్రాన్నీ ప్రారంభించారు. ఇక మరో దర్శకుడు లింగుస్వామి కూడా తన తొలి తెలుగు చిత్రాన్ని ఇటీవలే సెట్ పైకి తీసుకెళ్లారు. రామ్ పోతినేని హీరోగా నటిస్తున్నారు. గతంలో చిరంజీవితో స్టాలిన్, మహేష్‌బాబుతో స్పైడర్ సినిమాలు తీసిన మురుగదాస్ మరోసారి తెలుగులో నేరుగా చిత్రం చేసేందుకు సిద్ధమవుతున్నారు.

UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

## 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

~~2 Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports









Design By CREATIVE ETHICS.COM +91 9032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io